http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 14 అక్టోబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# అలయ్ బలయ్ మంచి కార్యక్రమం





- తెలంగాణ ఉద్యమంలో అందరినీ కలిపిన 'అలయ్ బలయ్'
- తెలంగాణ ఉద్యమంలో అందరూ ఒక తాటికి వచ్చి కలిసి పని చేసేందుకు ఉపయోగపడింది
- ఈ అలయ్ బలయ్ స్ఫూర్తితోనే తెలంగాణ జేఏసీ ఏర్పాటు అయింది
- అలయ్ బలయ్ కార్యాక్రమం తెలంగాణ సంస్కృతిని కాపాడే మంచి కార్యక్రమం
- సమైక్యత అంటే అందరూ ఒకేమాట మీద నిలబడటమే కాదు.. ఇతరుల ఇష్టాలను సైతం గౌరవించటం

హైదరాబాద్

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమంలో అందరూ ఒక తాటికి వచ్చి కలిసి పని చేసేందుకు ఉపయోగపడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అలయ్ బలయ్ స్ఫూర్తితోనే తెలంగాణ జేఏసీ ఏర్పాటు అయిందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు రాజకీయ నాయకులు విడివిడిగా ఎవరికీ వారు కార్యక్రమాలు నిర్వహించుకునే వారని తెలిపారు. - మిగతా3లో



శాసనమండలి చీఫ్ విప్ నియామకం

## రాజ్యాంగబద్ధంగానే జరిగింది

- మహేందర్ రెడ్డికి మండలిలో చీఫ్ విప్ పదవి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మహేందర్ రెడ్డికి ఎలా ఇస్తారన్న హరీశ్
- రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందంటూ విమర్శలు
- బీఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్న మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్

బీఆర్ఎస్‌కు చెందిన మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారంటూ మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఇవ్వడం రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుందని మండిపడ్డారు. హరీశ్ రావు వ్యాఖ్యలకు - మిగతా3లో



## కలుషిత నీటి సరఫరా వల్ల జరిగిన మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే


- కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి..
- ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే.. కేటీఆర్ ఆగ్రహం
- తెలంగాణ అంతటా తాగునీరు సరఫరా చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తి చేసింది
- ఈ ప్రాజెక్టును కూడా రేవంత్ సర్కార్ సరిగ్గా నిర్వహించలేకపోతుంది

హైదరాబాద్

కలుషిత తాగునీరు తాగి సంగారెడ్డి జిల్లాలో ఇద్దరు మరణించిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతపై మండిపడ్డారు. తెలంగాణ అంతటా తాగునీరు సరఫరా చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తి చేసిందని తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ జలాలను శుద్ధి చేసి రాష్ట్రమంతటా తాగు నీరు ఇచ్చే ఈ ప్రాజెక్టును కూడా రేవంత్ సర్కార్ సరిగ్గా నిర్వహించలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజీవన్‌రావుపేటలో కలుషిత నీటి - మిగతా3లో

# మళ్లీ టీఆర్ఎస్సేనా?

- పార్టీ పేరు మార్చగానే ఓటమిపాలైందనే రాష్ట్రమంతా టాక్
- పేరు మార్చిన తర్వాతే డౌన్ ఫాల్ మొదలైందని కార్యకర్తలు అందరూ చర్చించుకున్నారు
- అదే విషయాన్ని బయటకి ఒప్పుకోకపోయినా అధిష్టానం కూడా దాదాపుగా ఏకీభవించింది
- తాజాగా కేటీఆర్ చేసిన కామెంట్స్ మళ్లీ పార్టీ పేరును టిఆర్ఎస్‌గా మారుస్తారన్న చర్చకు దారితీసింది




హైదరాబాద్

తెలంగాణ సాధించి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన పార్టీ పేరు మార్చగానే ఓటమిపాలైందనే టాక్ రాష్ట్రమంతా వినిపించింది. తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాష్ట్ర సమితి వరకు పార్టీ ప్రయాణం గమనిస్తే అదే అర్థమవుతుంది. పేరు మార్చిన తర్వాతే డౌన్ ఫాల్ మొదలైందని కార్యకర్తలు అందరూ చర్చించుకున్నారు. అదే విషయాన్ని బయటకి ఒప్పుకోకపోయినా అధిష్టానం కూడా దాదాపుగా ఏకీభవించింది. తాజాగా కేటీఆర్ చేసిన కామెంట్స్ మళ్లీ పార్టీ పేరును టిఆర్ఎస్‌గా మారుస్తారన్న చర్చకు దారితీసింది. ఇటీవల వచ్చిన రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను ఉద్దేశించి 2029లో ప్రాంతీయ పార్టీలదే దేశవ్యాప్త హవా అంటూ ఆయన కామెంట్ చేశారు. అయితే ఇప్పటికే పేరు మార్చుకొని జాతీయ పార్టీగా ఉన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్ ప్రాంతీయ పార్టీలది హవా అంటూ వ్యాఖ్యానించడం పైన కార్యకర్తలు కూడా కన్ఫ్యూజ్ అయ్యారు. మరోవైపు కార్యకర్తల్లో కచ్చితంగా పేరు మార్పు జరుగుతుందంటూ - మిగతా3లో



## 75 మంది వైద్యుల మూకుమ్మడి రాజీనామాలకు రెడీ

- దీదీ దిగిరావాలని డిమాండ్
- ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని వారు హెచ్చరిక
- కళ్యాణి జేఎన్ఎంకు చెందిన 75 మంది సీనియర్ వైద్య బృందం నిరసనకారులకు మద్దతు
- కోల్ కతా హత్యాచార ఘటన తమను మానసికంగా దెబ్బ తీసింది
- ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలి



## గుజరాత్‌లో ఘోర ప్రమాదం

- ఫ్యాక్టరీ నిర్మాణ స్థలంలో కూలిన గోడ, మట్టి దిబ్బలు..
- 9 మంది కూలీలు మృతి
- మృతులంతా 20 నుంచి 30 ఏళ్ల వయస్కులు, ఇద్దరు మహిళలు ఉన్నారు
- మరణించిన వారిలో ఎక్కువ మంది గుజరాత్‌లోని దాహోద్‌కు చెందినవారు, రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు కూలీలు కూడా ఉన్నారు

# ఇక భారీగా ఐఏఎస్‌ల మార్పులు



- త్వరలోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ట్రాన్ ఫర్స్
- మరోసారి భారీ స్థాయిలో సివిల్ సర్వీసెస్ అధికారుల బదిలీలు
- ఏపీ క్యాడర్ అధికారులను వెంటనే సొంత రాష్ట్రంలో చేరాలని కేంద్రం 11 మంది సివిల్ సర్వీసెస్ అధికారుల్ని ఆదేశం

హైదరాబాద్

తెలంగాణలో మరోసారి భారీ స్థాయిలో సివిల్ సర్వీసెస్ అధికారుల బదిలీలు జరగనున్నాయి. బుధవారం కేంద్రం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా త్వరలోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ట్రాన్ ఫర్స్ ఉండనున్నాయి. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ అధికారులను వెంటనే సొంత రాష్ట్రంలో చేరాలని కేంద్రం 11 మంది సివిల్ సర్వీసెస్ అధికారుల్ని ఆదేశించింది. దీంతో తెలుగు రాష్ట్రాల మధ్య అధికారుల మార్పిడి జరగనుంది. ఉమ్మడి ఏపీ విభజన తర్వాత తెలంగాణ, ఏపీ మధ్య క్యాడర్ కేటాయింపులపై పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కోర్టును సైతం ఆశ్రయించారు. అయినా ఆయా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ఫలితం దక్కలేదు. అధికారులు తమ అభ్యంతరాలను పక్కన పెట్టి తక్షణం కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని స్పష్టం చేసింది. తెలంగాణ నుంచి ఐదుగురు ఐఏఎస్‌లు, ముగ్గురు ఐపీఎస్‌లు, అలాగే ఏపీ నుంచి ఐదుగురు ఐఏఎస్‌లు రిలీవ్ కానున్నారు. తెలంగాణలోనే పని చేస్తున్న సీనియర్ మోస్ట్ ఐపీఎస్ అధికారి, మాజీ డీజీపీ అంజనీకుమార్ సహా అభిలాష్ బిస్త్, అభిషేక్ మహంతిలను రిలీవ్ చేస్తూ కేంద్రం నిర్ణయించింది. వీరిని ఏపీ ప్రభుత్వంలో చేరాలని ఆదేశాలిచ్చింది. 2019 ఎన్నికల సమయంలో అభిషేక్ మహంతి కడప జిల్లా ఎస్పీగా పని చేసి తెలంగాణకు - మిగతా3లో

# వైద్యుల మూకుమ్మడి రాజీనామాలకు రెడీ

**కోల్‌కతా:** ట్రైనీ జూనియర్ డాక్టర్‌పై హత్యాచార ఘటన వెస్ట్ బెంగాల్ అధికార పార్టీ టీఎంసీ నేతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. బాధితురాలి కుటుంబానికి మద్దతుగా ఆర్జీ కర్ ఆసుపత్రికి చెందిన పలువురు జూనియర్ డాక్టర్లు నిరాహార దీక్ష చేస్తున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమించింది. నిరాహార దీక్ష చేస్తున్న బాధితులకు మద్దతు తెలపడానికి 75 మంది వైద్యులు ముందుకొచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని వారు హెచ్చరించారు. కళ్యాణి జేఎన్ఎంకు చెందిన 75 మంది సీనియర్ వైద్య బృందం నిరసనకారులకు మద్దతు తెలిపింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ వైద్యులకు సంఘీభావంగా రాజీనామా చేయడానికి తామంతా సిద్ధమేనని వైద్యులు తెలిపారు. అక్టోబర్ 14 నుండి విధుల్లో పాల్గొనవద్దని నిర్ణయించుకున్నట్లు పశ్చిమ బెంగాల్ హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్‌కు ఇమెయిల్ ద్వారా తెలియజేశారు. కోల్ కతా హత్యాచార ఘటన తమను మానసికంగా దెబ్బ తీసిందని.. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ వైద్యుల ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడంపై వారు మండిపడుతున్నారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, ఘటనకు కారణమైన ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్‌ను వెంటనే తొలగించాలని, పని ప్రాంతాల్లో మహిళలకు భద్రత కల్పించాలని వారు డిమాండ్



చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న అనేక మంది వైద్యులు ఇప్పటికే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి రాజీనామా లేఖలను సమర్పించారు. వైద్యుల సామూహిక రాజీనామాలు చెల్లవని, సర్వీస్ రూల్స్ ప్రకారం వ్యక్తిగతంగా సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టులో ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాలలో ట్రైనీ వైద్యురాలిపై ఓ కామాంధుడు హత్యాచారం చేసిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైద్య విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు చేశారు. సీఎం మమతా బెనర్జీ తమ డిమాండ్లను నెరవేర్చేందుకు హామీ ఇవ్వడంతో, 12 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో నిరవధిక నిరాహార దీక్ష చేసి తమ నిరసనలను కొనసాగిస్తున్నారు.

# ఖాన్ హీరోల మధ్య సంధాన కర్త, ఖరీదైన జీవితం, లగ్జరీ కార్ల కలెక్షన్


**ముంబై:** ఎన్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖి హత్య మహారాష్ట్రలో సంచలనం సృష్టించిన కొద్ది గంటలకే ఆయనను తామే హత్య చేసినట్టు లారెన్స్ బిష్ణోయ్ గ్రూప్ ప్రకటించింది. దీంతో బాబా సిద్ధిఖి హత్యకు బాలీవుడ్‌తో ఆయనకు సత్సంబంధాలు ఉండటం ఒక కారణం కావచ్చా అనే కొత్త కోణం కూడా వెలుగుచూసింది. 67 ఏళ్ల సిద్ధిఖి రాజకీయాల్లో ప్రముఖుడే కాకుండా బాలీవుడ్ సెలబ్రిటీస్‌తో నూ మంచి స్నేహసంబంధాలు సాగించేవారు. విలాసవంతమైన లైఫ్ స్టయిల్‌తో పాటు లగ్జరీ కార్లను సేకరించడంలోనూ ఆయన ముందుండే వారు. రూ.76 కోట్ల విలువైన ఆస్తులు కలిగి ఉన్నారు. మరిన్ని వివరాల్లోకి వెళ్తే.. సిద్ధికి ఏటా ఇచ్చే ఇఫ్తార్ విందుకు బాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులంతా పోటీపడి హాజరయ్యేవారు. సల్మాన్ ఖాన్, షారూక్ ఖాన్, సంజయ్ దత్ వంటి ప్రముఖులు ఈ ఆత్మీయ అతిథ్యంలో పాల్గొనేవారు. సల్మాన్ ఖాన్, షారూక్ ఖాన్ మధ్య అభిప్రాయ భేదాలు వచ్చినప్పుడల్లా ఆయన సంధాన కర్తగా వ్యవహరించి వారిని తిరిగి కలుపుతుండేవారు. ఇక సంపాదనపరంగా చూసినప్పుడు, 2014 ఎన్నికల అఫిడవిట్‌లో తనకు రూ.76 కోట్ల విలువైన ఆస్తులున్నట్టు సిద్ధిఖి ప్రకటించారు. 2004లో రూ.12 కోట్ల ఆస్తులుండగా, 2009లో అది రూ.25 కోట్లకు చేరింది. రూ.23.58 కోట్ల రుణాలు ఉన్నట్టు కూడా ఆయన డిక్లేర్ చేశారు. లగ్జరీ కార్లంటే బాగా మోజుపడేవారు. 2014లో రూ.31 లక్షలు విలువ చేసే మెర్సిడెస్ బెంచ్ ఎ180 స్పోర్ట్ ఉండేది. ఆయన భార్యకు రూ.86.54 లక్షలు విలువ చేసే మెర్సిడెస్ బెంచ్ ఎస్ క్లాస్ 350 ఎల్ ఉండేది. సిద్ధిఖికి



సొంతంగా బీఎండబ్లూ సిరీస్, రోల్స్ రాయస్ ఫాంటమ్ కూడా ఉందంటారు. 2014లో సిద్ధిఖి, ఆయన భార్యకు రూ.6 కోట్ల విలువైన జ్యూయెలరీ ఉంది. బాంద్రాలో రూ.4 కోట్ల విలువైన కమర్షియల్ ప్రాపర్టీ ఆయనకు ఉంది. అదనంగా మరో కోటి 91 లక్షల ఆస్తులున్నాయి. బాంద్రాలో భార్యాభర్తలకు రూ.3 కోట్ల 15 లక్షలు విలువచేసే రెసిడెన్షియర్ ప్రాపర్టీలు ఉన్నాయి. బాంద్రా, కలిన, శాంతాక్రుజ్ ఈస్ట్‌లో ఆయన భార్య పేరిట పలు ఆస్తులు కూడా ఉన్నాయి. ఇక సంపాదనపరంగా చూసినప్పుడు, 2014 ఎన్నికల అఫిడవిట్‌లో తనకు రూ.76 కోట్ల విలువైన ఆస్తులున్నట్టు సిద్ధిఖి ప్రకటించారు. 2004లో రూ.12 కోట్ల ఆస్తులుండగా, 2009లో అది రూ.25 కోట్లకు చేరింది. రూ.23.58 కోట్ల రుణాలు ఉన్నట్టు కూడా ఆయన డిక్లేర్ చేశారు. లగ్జరీ కార్లంటే బాగా మోజుపడేవారు. 2014లో రూ.31 లక్షలు విలువ చేసే మెర్సిడెస్ బెంచ్ ఎ180 స్పోర్ట్ ఉండేది. ఆయన భార్యకు రూ.86.54 లక్షలు విలువ చేసే మెర్సిడెస్ బెంచ్ ఎస్ క్లాస్ 350 ఎల్ ఉండేది. సిద్ధిఖికి సొంతంగా బీఎండబ్లూ సిరీస్, రోల్స్ రాయస్ ఫాంటమ్ కూడా ఉందంటారు. 2014లో సిద్ధిఖి, ఆయన బార్యకు రూ.6 కోట్ల విలువైన జ్యూయెలరీ ఉంది. బాంద్రాలో రూ.4 కోట్ల విలువైన కమర్షియల్ ప్రాపర్టీ ఆయనకు ఉంది. అదనంగా మరో కోటి 91 లక్షల ఆస్తులున్నాయి. బాంద్రాలో భార్యాభర్తలకు రూ.3 కోట్ల 15 లక్షలు విలువచేసే రెసిడెన్షియర్ ప్రాపర్టీలు ఉన్నాయి. బాంద్రా, కలిన, శాంతాక్రుజ్ ఈస్ట్‌లో ఆయన భార్య పేరిట పలు ఆస్తులు కూడా ఉన్నాయి. బీహార్‌లో పుట్టిన సిద్ధికి చిన్నప్పుడే ముంబై వచ్చేశారు. సెయింటేన్స్ హైస్కూలులో పాఠశాల విద్య, ఎంఎంకే కాలేజీలో బీకామ్ డిగ్రీ చేసారు. ఆయితే కాలేజీ విద్యను ఆయన పూర్తి చేయలేదంటారు. 12వ తరగతి ప్యాస్ అయినట్టు ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించారు. విద్యార్థి నేతగా కెరీర్ ప్రారంభించి మున్సిపల్ కార్పొరేటర్‌గా రెండుసార్లు పనిచేశారు. 1999లో తొలిసారిగా బాంద్రా నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. తిరిగి 2004, 2009లో కూడా ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బీజేపీ అభ్యర్థి ఆశిష్ షెలార్ చేతిలో ఓడిపోయారు.

## మంటలతో రోడ్డుపై వేగంగా కదిలిన కారు.. షాకైన వాహనదారులు, స్థానికులు

జైపూర్: కారుకు మంటలు వ్యాపించడంతో డ్రైవర్ దానిని రోడ్డు పక్కగా నిలిపాడు. అయితే మంటలంటుకున్న కారు ఉన్నట్టుండి ముందుకు కదిలింది. దీంతో అక్కడున్న పలువురు వాహనదారులు షాక్ అయ్యారు. కదులుతున్న ఆ కారు నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. చివరకు డివైడర్‌ను ఢీకొన్న ఆ కారు ఆగడంతో అంతా ఊరట చెందారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం జైపూర్-అజ్మీర్ వంతెనపై ఒక కారు ప్రయాణించింది. అయితే ఆ కారులోని ఏసీ నుంచి పొగలు రావడాన్ని డ్రైవర్ జితేంద్ర గమనించాడు. దీంతో రోడ్డు పక్కగా పార్క్ చేశాడు. బానెట్‌ను తెరిచి చూడగా ఇంజిన్ నుంచి వచ్చిన మంటలు ఆ కారంతా వ్యాపించాయి. దీంతో డ్రైవర్ అక్కడి నుంచి దూరంగా వెళ్లాడు. కాగా, మంటలు వ్యాపించిన ఆ కారు ఉన్నట్టుండి ముందుకు కదిలింది. ఆ రోడ్డుపై ఉన్న ద్విచక్ర వాహనదారులు, స్థానికులు ఇది చూసి షాక్ అయ్యారు. మంటలు వ్యాపించిన కారు వేగంగా దూసుకురావడం చూసి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. చివరకు వంతెన కింద ఉన్న డివైడర్ పోల్‌ను ఢీకొట్టడంతో ఆ కారు ఆగిపోయింది. మంటల్లో అది కాలిపోయింది. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకున్నారు. కారుకు వ్యాపించిన మంటలను ఆర్పివేశారు. మంటల కారణంగా కారు హ్యాండ్ బ్రేక్ ఫెయిలై ఉంటుందని, దీంతో అది ముందుకు కదిలిందని అధికారులు తెలిపారు. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని చెప్పారు. అయితే మంటలు వ్యాపించిన కారు రోడ్డుపై వేగంగా కదిలిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# 16న సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం..!

**శ్రీనగర్ :** జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారు అయినట్లు సమాచారం. అక్టోబర్ 16వ తేదీన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపట్టను న్నారని సమాచారం. అయితే శుక్రవారం సీఎం అభ్యర్థి ఒమర్ అబ్దుల్లా విలేకర్లతో మాట్లాడుతూ.. గత ఆరేళ్లుగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమల్లో ఉందని గుర్తు చేశారు. దీనికి ముగింపు పలికేందుకు కేబినెట్ నోట్ తయారు చేయాల్సి ఉందన్నారు.



ఈ నోట్‌ను రాష్ట్రపతి భవన్‌తోపాటు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు సైతం పంపిస్తామన్నారు. అందుకు సంబంధించిన ప్రక్రియా సోమవారం పూర్తవుతుందని తెలిపారు. అనంతరం సీఎంగా బాధ్యతలు చేపట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. అన్ని సవ్యంగా జరిగితే బుధవారం అంటే అక్టోబర్ 16వ తేదీన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతానని ఆయన తెలిపారు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్న జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఇటీవల మూడు విడతలుగా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కూటమిలో ఆ రాష్ట్ర ఓటరు పట్టం కట్టారు. నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి 42 స్థానాలు, కాంగ్రెస్ పార్టీకి 6 గెలుచుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు తమను అనుమతించాలంటూ శుక్రవారం సాయంత్రం జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను సీఎం అభ్యర్థి ఒమర్ అబ్దుల్లా భేటీ వెల్లడించారు. అలాగే తమతోపాటు సీపీఐ(ఎం), ఆప్, స్వతంత్ర్య అభ్యర్థులు సైతం తమ వెంట ఉన్నారని ఎల్జీకి ఒమర్ అబ్దుల్లా వివరించారు. 2009 నుంచి 2014 వరకు ఒమర్ అబ్దుల్లా జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా పని చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు. ఇక 2019లో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసింది. దీంతో దాదాపు దశాబ్దం అనంతరం ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరిగిన తొలి ఎన్నికలు ఇవి. దాంతో ఆ రాష్ట్ర ఓటరు నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి ఓటు వేసి మద్దతుగా నిలిచారు.

## మాజీ మంత్రి బాబా సిద్దిఖీ దారుణ హత్య.. స్పందించిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ :** ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్యపై లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆదివారం తన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ హత్య ఘటనతో మహారాష్ట్రలో శాంతి భద్రతలు పూర్తిగా కుప్పకూలాయనే విషయం తేటతెల్లమవుతుందన్నారు. ఈ హత్య ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో న్యాయం గెలవాలన్నారు. అయితే బాబా హత్య వార్త తానను షాక్‌కు గురి చేసిందని చెప్పారు. ఈ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా బాబా కుటుంబానికి రాహుల్ గాంధీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. శనివారం రాత్రి 9.30 గంటలకు బాంద్రాలోని తన కుమారుడు జీషన్ సిద్దిఖీ కార్యాలయం వెలుపల మాజీ మంత్రి బాబా సిద్దిఖీపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఆయన కుప్పకూలి పోయారు. దీంతో ఆయనని లీలావతి ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మరణించారని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. ఈ కాల్పులు జరిపింది బిష్ణోయ్ గ్యాంగ్ అని పోలీసులు భావిస్తున్నారు. ఆ క్రమంలో ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. 66 ఏళ్ల బాబా సిద్దిఖీ బాంద్రా పశ్చిమ నియోజకవర్గం నుంచి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ హత్య ఘటనపై విచారణను ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇక ఈ హత్యపై ఎన్సీపీ శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీ సుప్రియా సులే సైతం స్పందించారు. ఈ హత్య ఘటన రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితికి అద్దం పడుతుందని అన్నారు. అధికార పార్టీకి చెందిన వ్యక్తికే ఈ విధంగా జరిగితే ఎలా అని ఆమె ప్రశ్నించారు. ఈ తరహా ఘటనలు ఏ మాత్రం ఆమోదయోగ్యమైనవి ఆమె స్పష్టం చేశారు.

## గుజరాత్‌లో ఘోర ప్రమాదం



**అహ్మదాబాద్:** ఫ్యాక్టరీ నిర్మాణ స్థలంలో గోడ, మట్టి దిబ్బలు కూలాయి. ఈ సంఘటనలో ఇద్దరు మహిళలు సహా తొమ్మిది మంది కార్మికులు మరణించారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. జేసీబీలతో సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను బయటకు తీశారు. గుజరాత్‌లోని మెహసానా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కడి పట్టణం సమీపంలోని జసల్‌పూర్ గ్రామంలో స్టెయిన్‌లెస్ స్టీల్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నాడు. శనివారం అక్కడ ట్యాంక్ నిర్మాణం కోసం 16 అడుగుల లోతు గొయ్యి తవ్వారు. అయితే పక్కన ఉన్న గోడ కూలడంతోపాటు మట్టి పెళ్లలు ఆ కూలీలపై పడ్డాయి. దీంతో కూలీలు శిథిలాల కింద చిక్కుకుని మరణించారు. కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. రెండు గంటలపాటు సహాయక చర్యలు చేపట్టారు. తొమ్మిది మంది కూలీల మృతదేహాలను బయటకు తీశారు. గాయపడిన ఒక వ్యక్తిని రక్షించారు. మృతులంతా 20 నుంచి 30 ఏళ్ల వయస్కులని, ఇద్దరు మహిళలు ఉన్నారని పోలీసులు తెలిపారు. మరణించిన వారిలో ఎక్కువ మంది గుజరాత్‌లోని దాహోద్‌కు చెందినవారని, రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు కూలీలు కూడా ఉన్నారని చెప్పారు. మరోవైపు గుజరాత్ సీఎంతోపాటు ప్రధాని మోదీ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ఇవ్వనున్నట్లు పీఎంవో కార్యాలయం పేర్కొంది.

## సహారా ఎడారిలో నీరు



**న్యూఢిల్లీ :** సహారా ఎడారిలో నీటిమడుగులు ఏర్పడ్డాయి. ఆ ప్రాంతంలో ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో సందడి చేస్తున్నాయి. సహారా ఎడారి మొరాకో దేశంలో విస్తరించి ఉంది. ప్రస్తుతం ఈ ఎడారిలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈత చెట్లు, నీటిమడుగుల మధ్య నీటిమడుగులు ఏర్పడ్డాయి. ఈ దృశ్యాలు సోషల్ మీడియా లో సందడి చేస్తున్నాయి. ఆగ్నేయ మొరాకో దేశంలో విస్తరించిన సహారా ఎడారిలో వర్షాలు కురుస్తాయి. అయితే గత సెప్టెంబర్ నెలలో ఈ ప్రాంతంలో కురవాల్సిన వర్షం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయింది. మొరాకో రాజధాని రబాత్ నగరానికి దక్షిణంగా 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న టాగో నైట్ గ్రామంలో గత 24 గంటల వ్యవధిలో 100 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.వర్షాలు విస్తారంగా కురవడంతో సహారా ఎడారి ప్రాంతం సముద్రం లాగా కనిపిస్తోంది. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో సందడి చేయడంతో పర్యాటకులు ఈ ప్రాంతానికి తరలివస్తున్నారు. ఈత చెట్లు, ఖర్జూర చెట్ల మధ్య ఏర్పడిన నీటి గుంతులను చూసి ఆశ్చర్యపోతున్నారు. " ఈ దృశ్యాలను మేము నమ్మలేకపోతున్నాం. సహారా ఎడారిలో ఈ స్థాయిలో వర్షాలకురుస్తున్నాయంటే ఆశ్చర్యంగా ఉంది. గత 50 సంవత్సరాలలో మొదటిసారిగా ఇక్కడ వర్షపాతం నమోదయింది. ఇది మాకు సంభ్రమాశ్చర్యానికి గురిచేస్తోందని" మొరాకో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మెటీరియాలజీ హుస్సేన్ పేర్కొన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో దారుణమైన కరువు ఏర్పడింది. దీంతో రైతులు తమ పొలాలను మొత్తం బీడుగా ఉంచారు. అయితే ఇప్పుడు వర్షాలు కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ పొలాలను తిరిగి సాగు చేసుకుంటామని చెబుతున్నారు.. ఇక భారీ వర్షాలు కురవడం వల్ల అల్జీరియా ప్రాంతంలో 20 మందికి పైగా కన్నుమూశారు. వేలాది ఎకరాలలో ఖర్జూర తోటలు దెబ్బతిన్నాయి. దీంతో ప్రభుత్వం వరద సహాయక చర్యలను చేపట్టింది. జాగోర ? టాటా మధ్య 50 సంవత్సరాలుగా ఎండిపోయిన ఇరిగి అనే సరస్సు రెండుగా నీటితో కనిపిస్తోంది. నాసా విడుదల చేసిన ఉపగ్రహ చిత్రాలలో ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొన్ని సంవత్సరాలుగా కరువు తాండవం చేయడంతో.. చాలామంది విదేశాలకు వలస వెళ్లిపోయారు. కొంతమంది రైతులు భూములను అడ్డగోలు ధరలకు అమ్ముకున్నారు. తీరా ఇన్ని సంవత్సరాల తర్వాత వర్షాలు కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన నీటి వనరులు జల కళ ను సంతరించుకున్నాయి. అయితే మరి కొద్ది రోజులపాటు ఈ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

## 'షిండే సర్కారు మహిళలను మోసం చేస్తోంది' ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ ధ్వజం

మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం మహిళలను మోసం చేస్తున్నదని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్ పవార్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి 'లడ్కీ బెహన్ ఇన్‌కమ్ సపోర్ట్ స్కీమ్ ఫర్



వుమెన్'తో మహిళలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ పథకానికి బడ్జెట్, నిధుల కేటాయింపులపై స్పష్టత లేనేలేదని అన్నారు. షిండే ప్రభుత్వం ఈ పథకానికి స్పష్టతనిచ్చి, ప్రత్యేకంగా నిధులను కేటాయించగలిగితే తమ పార్టీ వ్యతిరేకించదని చెప్పారు. మహిళల భద్రత, రైతుల ఆందోళన, ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిపోవడం లాంటి అంశాల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ () కూటమి (ఎన్సీపీలోని పవార్ వర్గం, శివసేనలోని ఉద్ధవ్ థాకరే వర్గం, కాంగ్రెస్) శ్వేతపత్రం విడుదల చేసింది. ముఖ్యమంత్రి మాఝీ లడ్కీ బెహన్ ఇన్‌కమ్ సపోర్టు పథకం ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభమైందని, అమితు ఈ పథకానికి నిధులు సమకూర్చడానికి అవసరమైన ఆర్థిక వనరులు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర లేవని ప్రతిపక్షం కూటమి విమర్శించింది.

# అలయ్ బలయ్ మంచి కార్యక్రమం





-మొదటిపేజీ తరువాయి

కానీ అలయ్ బలయ్‌తో గవర్నర్ దత్తాత్రేయ అందర్నీ ఒక తాటిపైకి తీసుకు వచ్చారన్నారు. ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అలయ్ బలయ్ కార్యాక్రమం తెలంగాణ సంస్కృతిని కాపాడే మంచి కార్యక్రమం అని ఆయన అభివర్ణించారు. గత 19 ఏళ్ళ నుంచి ఈ కార్యక్రమాన్ని గవర్నర్ బండారు దత్తాత్రేయ నిర్వహిస్తున్నారన్నారు. ఈ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించటం నిజంగా అభినందనీయమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి సంబంధించిన కార్యక్రమం కావడంతో కాంగ్రెస్ పార్టీలోని నేతలమంతా తరలివచ్చినట్లు సీఎం రేవంత్ వెల్లడించారు. ఈ అలయ్ బలయ్ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, తెలంగాణ గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ, ఉత్తరాఖండ్ గవర్నర్, కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. సమైక్యత వారధుల నిర్మాణం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. పండుగలకు ఆధ్యాత్మిక ప్రాధాన్యతతో పాటు సామాజిక ప్రాధాన్యత కూడా ఉందన్నారు. సమైక్యత అంటే అందరూ ఒకేమాట మీద నిలబడటమే కాదు.. ఇతరుల ఇష్టాలను సైతం గౌరవించటమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు.

అలయ్ బలయ్ కార్యక్రమంలో రాజకీయ నేతల సందడి..

ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, రఘునందనరావు తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వీహెచ్, కేకేలు విచ్చేశారు. బీఆర్ఎస్ నుంచి తలసాని, శ్రీనివాసగౌడ్, స్వామి గౌడ్ వచ్చారు. ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం, ఆర్ కృష్ణయ్యలు హాజరయ్యారు. అలాగే ఏపీ మంత్రి సత్యకుమార్ సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్.. త్వరలోనే మీ పొలాలకు..



**భద్రాద్రి కొత్తగూడెం:** తెలంగాణ రైతులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. రైతుల బోరు బావులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా అన్నదాతలకు అదనపు ఆదాయం వస్తుందని భట్టి ఆశాభావం వ్యక్తం చేశారు. అశ్వరావుపేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో నిర్మించిన పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. రూ.36కోట్లతో నిర్మించిన 2.5 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను డిప్యూటీ సీఎం భట్టితోపాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ..” న్యూ ఎనర్జీ పాలసీపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. త్వరలో రైతుల బోరు బావులకు ప్రభుత్వ ఖర్చుతో సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తాం. దీని ద్వారా రైతులకు కరెంట్ ఖర్చు ఉండదు. పైగా సోలార్ ప్యానల్స్ ద్వారా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం వస్తుంది. పంటతోపాటు పవర్‌పైనా అన్నదాతలు అదనపు లాభం పొందేలా పైలట్ ప్రాజెక్టు చేపట్టనున్నాం. ముందుగా పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ ఖర్చుతో రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్టు చేపడతాం. విజయ దశమి రోజు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో బయో మాస్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రపంచమంతా థర్మల్ పవర్ నుంచి గ్రీన్ పవర్ వైపు అడుగులు వేస్తోంది. తెలంగాణలో 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీ చేశాం. బీఆర్ఎస్ పార్టీ నేతలు రుణమాఫీపై విమర్శలు చేస్తున్నారు. మేము చేసిన మంచిని చూసి వాళ్లు ఓర్వలేకపోతున్నారు. పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది. రూ.73వేల కోట్లు తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయించాం” అని చెప్పారు. అనంతరం అశ్వరావుపేటలో ఆయిల్ పామ్ రైతులకు సాగు, పంట విస్తరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, కూనంనేని, రాగమయి, ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరయ్యారు.

# కొత్త పాలసీతో ముందుకు వస్తున్న పారిశ్రామిక వేత్తలు

**హైదరాబాద్ :** పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం స్వాగతం పలుకుతోంది. అవసరమైన అన్ని అనుమతులు, భూకేటాయింపులను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు చేపడుతోంది. కొత్త పాలసీ విడుదల చేయడంతో తెలంగాణలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలు కూడా ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం భూకేటాయింపులు జరిగిన ముఖ్యమైన కంపెనీల్లో ఇండోనేసియాకు చెందిన మయూర ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉంది. ఫుడ్ ప్రాసెసింగ్ తయారీ పరిశ్రమ నెలకొల్పేందుకు రూ.158.80 కోట్ల పెట్టుబడి ద్వారా 866 మందికి ఉపాధి లభించనుంది. లోహం మెటీరియల్స్ ప్రై.లి.( లిథియం అయాన్ బ్యాటరీ తయారీ పరిశ్రమ) ఏర్పాటు కోసం రూ.502 కోట్ల పెట్టుబడులతో 414 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అమృతాంజన్ హెల్త్ కేర్ లిమిటెడ్ రూ.125.04 కోట్ల పెట్టుబడులతో 142 మందికి, జయదుర్గ హోమ్ డెకర్స్ రూ.114.12 కోట్ల పెట్టుబడులతో 950 మందికి, డ్రోగో డ్రోన్స్ ప్రై.లి రూ.34.63 కోట్ల పెట్టుబడులతో 300 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

వేగంగా ముందుకు సాగుతున్న అనుమతుల ప్రక్రియ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇటీవల దావోస్, అమెరికా, దక్షిణ కొరియాలో చేపట్టిన పర్యటనలతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. ఇద్దరు నేతలూ తమ పర్యటనలో వివిధ కంపెనీలతో విస్తృతంగా జరిపిన చర్చల ఫలితంగా అనేక సంస్థలు రాష్ట్రంలో తమ కంపెనీలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకువచ్చాయి. పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిన కంపెనీలతో పరిశ్రమల శాఖ నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారికి అవసరమైన భూమిని సమకూర్చే ప్రయత్నం చేస్తోంది. తద్వారా కంపెనీలు తీసుకొచ్చే క్రతువులో కీలక భూమిక పోషిస్తోంది. టీజీఐఐసీ ఆధ్వర్యంలో పరిశ్రమల స్థాపన, అనుమతుల ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చే ప్రతి సంస్థకూ టీజీఐఐసీ అండగా ఉంటోంది. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే కంపెనీల పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల పాలసీలకు అనుగుణంగా ఉన్న కంపెనీలకు ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు. కంపెనీలకు అందించే ప్రతి గజం భూమి సద్వినియోగం అయ్యేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నారు.

16 పరిశ్రమలకు మంత్రివర్గ ఉపసంఘం పచ్చజెండా : తెలంగాణలో కొత్తగా పలు పరిశ్రమల స్థాపనకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపినట్లు అధికారులు చెబుతున్నారు. 24 పరిశ్రమలపై చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం. ఇందులో 16 కంపెనీలకు ఆమోదముద్ర వేసినట్లు, మరో 8 పరిశ్రమలకు సంబంధించి మరింత సమాచారం అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు సమాచారం. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిశ్రమలకు ప్రోత్సాహంపై కీలక నిర్ణయాలు తీసుకుంది. పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక సంస్థలను ఆహ్వానించింది. భారీగా రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రకటించింది. దీంతో సానుకూలంగా స్పందించిన పలు కంపెనీలు పెట్టుబడులకు ముందుకు వచ్చి తమ ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుంచాయి. ఈ ప్రతిపాదనలపై సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కూడిన మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. వీటిలో ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది, రాయితీల గడువును పెంచమని కోరుతున్న కంపెనీలు కొన్ని ఉండగా, భూ కేటాయింపుల్లోనూ రాయితీలు అడుగుతున్నవి మరికొన్ని ఉన్నాయి. ఇలాంటి రెండు సిమెంట్ కంపెనీలు, ఒక ఆహార పరిశ్రమలతో పాటు మరో ఐదు పరిశ్రమలకు సంబంధించి మరిన్ని వివరాలను సమర్పించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మరో సమావేశంలో వీటిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఆమోదించిన కంపెనీలకు అవసరమైన భూ కేటాయింపులు, మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలపై సత్వరమే దృష్టిపెట్టాలని మంత్రివర్గ ఉపసంఘం ఉన్నతాధికారులను ఆదేశించింది. పరిశ్రమలకు అవసరమైన అనుమతుల జారీలో రెవెన్యూ, విద్యుత్, జలమండలి, రోడ్లు భవనాలు, కాలుష్య నియంత్రణ మండలి, తదితర శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించింది.

566.53 ఎకరాల భూమిని కేటాయింపు : టీజీఐఐసీ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి ,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన 10 కాలంలో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ఆధ్వర్యంలో 321 కంపెనీలు రాష్ట్రంలో రూ.7,108 కోట్లను పెట్టుబడులుగా పెట్టేందుకు ముందుకు వచ్చినట్టు టీజీఐఐసీ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కంపెనీల ద్వారా ప్రత్యక్షంగా 25,277 మంది తెలంగాణ యువతకు ఉద్యోగావకాలు లభిస్తాయని ఇప్పటివరకు అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. ఆయా కంపెనీల స్థాపన కోసం టీజీఐఐసీ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 566.53 ఎకరాల భూమిని కేటాయించినట్లు వివరించారు. రాష్ట్రంలో గత పది నెలల్లో కొత్త పరిశ్రమల స్థాపనలో పురోగతిపై నివేదికను ఇటీవల విష్ణువర్ధన్‌రెడ్డి విడుదల చేశారు. గత నెలలో పరిశ్రమలకు చేసిన కొన్ని భూకేటాయింపుల వివరాలను వెల్లడించారు.

## కలుషిత నీటి సరఫరా వల్ల జరిగిన మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే

-మొదటిపేజీ తరువాయి

సరఫరా వల్ల జరిగిన మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, చికిత్స పొందుతున్నవారికి తగిన సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దురదృష్టకరమైన ఘటనలు తెలంగాణలో మరెక్కడ జరగకుండా చూసుకోవాలన్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవరావుపేట గ్రామంలోని బీసీ కాలనీలో కొద్దిరోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. మంచి నీరు రాకపోవడంతో అందుబాటులో ఉన్న నీటినే ఆ కాలనీవాసులు తాగారు. కలుషిత నీరు తాగడం వల్ల ఆ కాలనీలో చాలామంది అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఇద్దరు దుర్మరణం చెందారు. మరో 50 మంది తీవ్ర అస్వస్థతతో చికిత్స పొందుతున్నారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో వారిలో ఇద్దర్ని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి.. ఒకరిని సంగారెడ్డి ఆస్పత్రికి తరలించారు.

## మళ్లీ టీఆర్ఎస్సేనా?

-మొదటిపేజీ తరువాయి


కొద్ది రోజులుగా చర్చ జరుగుతోంది. నిజానికి టెక్నికల్ గా చూస్తే పేరు మార్పు సాధ్యం కాదు. ఇదే విషయాన్ని గతంలో టీవీ9 స్టూడియోలో సుదీర్ఘ ఇంటర్వ్యూ ఇచ్చిన కేసీఆర్ కూడా చెప్పారు. ఒకసారి రాజకీయ పార్టీ పార్టీ పేరు మారాక ఆరు సంవత్సరాలు లాకింగ్ పీరియడ్ ఉంటుంది. ఈ ఆరేళ్లలో మళ్లీ పేరు మార్చుడానికి వీలు లేదు. ఇది ఎన్నికల కమిషన్ నిబంధన.ఒకవేళ ఆరేళ్ల తర్వాత పేరు మార్చుదామనుకున్న తెలంగాణ రాష్ట్ర సమితి అప్పటికి వేరే వ్యక్తులు రిజిస్టర్ చేసుకుంటే మళ్ళీ ఆ పేరు దక్కడం కష్టమే. సో మంచైనా చెడైనా భారత రాష్ట్ర సమితి పేరుతోనే రాజకీయాలు నిర్వహించాలి. కాకపోతే గతంలోలా ఇతర రాష్ట్రాల్లో పాగా వేస్తాం? జాతీయ స్థాయిలో చక్రం తిప్పుతామంటూ భావించిన బిఆర్ఎస్ అధిష్టానం ఇక పూర్తిస్థాయిలో తెలంగాణలోనే దృష్టి పెట్టాల్సిన పరిస్థితి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే పార్టీ పేరు మారినా.. ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రాంతీయ పార్టీగానే పరిమితమైంది. మొన్నటి ఎన్నికల్లో గెలిచి ఉంటే పక్కన ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా రాజకీయాల్లో బీఆర్ఎస్ తన అదృష్టాన్ని పరీక్షించుకునే అవకాశం ఉండేది.

## ఇక భారీగా ఐఏఎస్‌ల మార్పులు

-మొదటిపేజీ తరువాయి

బదిలీ అయ్యారు.ఇక ఐఏఎస్ ఆఫీసర్స్ లో రోనాల్డ్ రాస్ , ప్రశాంతి, వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణి ప్రసాద్ లతో కూడిన ఐదుగురు ఐఏఎస్‌లను ఏపీ క్యాడర్ కు వెళ్లాలని కేంద్రం తేల్చిచెప్పింది.ఏపీ నుంచి ఐదుగురు ఐఏఎస్?లను కేంద్రం రిలీవ్ చేసింది. వారిలో ఎస్ఎస్ రావత్, అనంత్ ?రామ్, సృజన, శివశంకర్, హరికిరణ్ ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ నెల 16లోగా వీరంతా తెలంగాణ ప్రభుత్వంలో రిపోర్ట్ చేయక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో త్వరలోనే మరోసారి భారీ స్థాయిలో బదిలీలు ఉండనున్నట్లు సమాచారం.

## ఏపీ సీఎం చంద్రబాబుపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం



ఏపీ సీఎం చంద్రబాబుపై బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐపీఎస్ పీవీ సునీల్‌కుమార్‌పై క్రమశిక్షణ చర్యల పేరుతో ఏపీ ప్రభుత్వం దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సునీల్‌కుమార్ ట్విట్టర్‌లో పెట్టిన పోస్టులో తప్పేముందని ప్రశ్నించారు. మీ విజ్ఞతకే వదిలేస్తున్నా అని అనడం సర్వీస్ రూల్స్ ఉల్లంఘన ఎట్ల అవుతుందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. ఒకసారి రాజ్యాంగంలోని ఆర్టికల్ 19ను మళ్లీ చదవాలని.. అప్పుడైనా విషయం అర్థమవుతుందేమోనని విమర్శించారు. ఇలాగే మీ దాడులు కొనసాగితే అఖిల భారత సర్వీసు అధికారులు ఎవరూ కూడా ప్రజలకు సేవ చేయడానికి ఆసక్తిని చూపించరని అన్నారు. అనుభవజ్ఞుడైన అడ్మినిస్ట్రేటర్‌ను అని చెప్పుకుంటూ ఇలా దౌర్జన్యాలను నిరంతరం కొనసాగిస్తున్నందుకు విచారంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో 2021 మే 14తన తనను రాజద్రోహం కేసులో అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేశారని.. చంపేందుకు యత్నించారని ఇటీవల ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు ఇచ్చిన ఫిర్యాదును ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్‌కుమార్‌తో పాటు మరికొందర్ని నిందితులుగా చేర్చి దర్యాప్తును ప్రారంభించింది. దీనిపై ఇటీవల పీవీ సునీల్‌కుమార్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ‘ సుప్రీంకోర్టులో మూడేళ్లు నడిచి, సాక్షాత్తూ సుప్రీంకోర్టు తిరస్కరించిన కేసులో కొత్తగా ఎఫ్ఐఆర్ వేయడాన్ని ఏమనాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నా’ అంటూ ఏపీ ప్రభుత్వ నిర్ణయంపై సునీల్‌కుమార్ ట్వీట్ చేశారు. సునీల్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు అఖిల భారత సర్వీస్ ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందకు వస్తాయని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని పీవీ సునీల్‌కుమార్‌పై అభియోగాలను నమోదు చేసింది.

## శాసనమండలి చీఫ్ విప్ నియామకం రాజ్యాంగబద్ధంగానే జరిగింది

-మొదటిపేజీ తరువాయి



మంత్రి శ్రీధర్ బాబు బదులిచ్చారు. శాసనమండలి చీఫ్ విప్ నియామకం రాజ్యాంగబద్ధంగానే జరిగిందని స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించిన మీదటే శాసనమండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటారని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హరీశ్ రావు ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలనుకుంటే కుదరదని స్పష్టం చేశారు. హరీశ్ రావు గతంలో శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉన్నారు, కాంగ్రెస్ కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిగా బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు... అప్పుడు జరిగిన సంగతులు ఆయనకు గుర్తు లేవా? అప్పుడు రాజ్యాంగ ఉల్లంఘన జరిగినట్టు అనిపించలేదా? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఇక అరెకపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడాన్ని కూడా మంత్రి శ్రీధర్ బాబు సమర్థించుకున్నారు. నిబంధనలను అనుసరించి, సంప్రదాయం ప్రకారమే విపక్ష సభ్యుడికి పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చామని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## విలువల బాటలో 'ప్రస్థానం'

రతన్ టాటా కేవలం వ్యాపార దిగ్గజం మాత్రమే కాదు ఆయన కలలను విశ్వసించే వ్యక్తి. ముఖ్యంగా భారతదేశ భవిష్యత్తును పునర్నిర్మించడానికి సాహసించేవారు. ఉప్పు నుండి ఉక్కు వరకు టీ నుండి ట్రక్స్ వరకు ఇలా ప్రతి దానిలో టాటా పేరు వినబడుతుంది. ఒక ప్రముఖ వ్యాపార దిగ్గజంగానే కాదు, పరోపకారి, మానవతావాదిగా తాను యువతరాలకు అత్యంత స్ఫూర్తిదాయకం. 23 లక్షల కోట్ల రూపాయల విలువతో, సుమారుగా 8 లక్షల మంది ఉద్యోగులతో మన దేశంలోనే అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యంగా టాటా కంపెనీ మొదటి స్థానంలో నిలిచింది. ఇంత పెద్ద కంపెనీని విజయవంతంగా నడిపించిన వ్యక్తి రతన్ టాటా. ఈయన చేసిన ఎన్నో సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం పద్మభూషణ్, పద్మవిభూషణ్‌లతో సత్కరించింది. ప్రపంచంలోని పలు విశ్వవిద్యాలయాలు ఆయనను డాక్టరేట్లతో గౌరవించాయి. మన దేశంలో మొట్టమొదటిసారిగా ఎయిర్‌లైన్స్ కంపెనీని ప్రారంభించింది టాటాలే. ఇప్పుడు ఎయిర్ ఇండియా మొదట టాటా ఎయిర్ లైన్స్‌గా ఉండేది కానీ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అది ప్రభుత్వం చేతిలోకి వెళ్లిపోయింది. తిరిగి 2022లో ఎయిర్ ఇండియాని టాటా గ్రూప్ చేజిక్కించుకుంది. ఇదొక్కటే కాదు ఆసియాలోనే మొట్ట మొదటి స్టీల్ కంపెనీ, అలాగే మన దేశంలోనే మొట్టమొదటి స్టార్ హోటల్ అయిన తాజ్ హోటల్‌ని స్థాపించింది కూడా టాటాలే. భారత దేశంలో ప్యాసింజర్ సెగ్మెంట్‌లో తయారైన మొదటి కారు టాటా ఇండికా. దీన్ని టాటా మోటార్స్ సంస్థ 1998లో తయారు చేసి మార్కెట్‌లోకి విడుదల చేసింది. అప్పటి నుంచి ఇది బడ్జెట్ కార్ల విభాగంలో మంచి ఆదరణ సంపాదించుకుంటూ వచ్చింది. కంపాక్ట్‌గా చిన్నగా ఉండే ఈ కారు ధర కూడా అంతే అందుబాటులో ఉండేది. దీంతో విడుదలైన రెండేళ్లలోనే ఈ మోడల్ సూపర్ సక్సెస్ అయింది. ఇండియాని ఒక ఎకనామిక్ సూపర్ పవర్ చేయాలని రతన్ టాటా కోరుకోలేదు. ఒక ఆనందకరమైన దేశంగా భారత్ ఎదగాలని అనుకున్నారు. అందుకే ఆయన పేద, మధ్య తరగతుల వాళ్ల కోసమే ఎక్కువగా కృషి చేశారు. అందుకు ఉదాహరణే టాటా నానో. ఒకసారి తన కారులో ప్రయాణిస్తూ ఉండగా వర్షంలో ఒక స్కూటర్ మీద ఒక భర్త , భార్య ఇద్దరు పిల్లలు ఇబ్బంది పడుతూ ప్రయాణించడం చూసి వెంటనే ఆయన పేద, మధ్య తరగతులకు అందుబాటులో ఉండేలా లక్ష రూపాయల్లో ఒక కారుని తయారు చేయాలనుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత చవకైన కారు విడుదలైంది. ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది. అయితే కొన్ని కారణాల వలన నానో కారు కొద్దిగా విఫలం అయ్యింది. నానో కారు తయారు చేయడం వల్ల వేల కోట్లలో నష్టాలు వస్తున్నప్పటికీ రతన్ టాటా వాటిని తయారు చేయడం ఆపలేదు. ఎందుకంటే అది ఆయన కలల కారు. కారులో తిరగాలనే ప్రతి పేదవాడి కలను నిజం చేయడమే ఆయన కల. సాధారణంగా వ్యాపారం అంటే లాభాలు, విస్తరణ, వారసత్వం ఇలా ఉంటుంది. కానీ టాటా అలా కాదు టాటా గ్రూప్ ఎప్పుడు కూడా తన కుటుంబం కోసమో, వ్యక్తిగత ఆస్తులను కూడపెట్టడం కోసమో వ్యాపారం చేయలేదు. కంపెనీకి వచ్చిన లాభాలలో 66% సమాజ సేవ కోసం ఖర్చు చేసే ఏకైక కంపెనీ ప్రపంచంలోనే టాటా గ్రూప్ ఒక్కటే. టాటాలు సంపాదిస్తున్న దాంట్లో చాలావరకు సమాజానికే వెచ్చిస్తున్నారు. అందుకే భారతీయులలో టాటా అంటే ఒక నమ్మకమైన బ్రాండ్‌గా స్థిరపడిపోయింది. నిజాయితీ, నైతిక విలువలు అనేవి టాటా గ్రూప్ బ్రాండ్ లోనే ఉన్నాయి. అందుకు తాజ్ హోటల్‌లో ఉగ్రవాదుల దాడి జరిగినప్పుడు అక్కడి ఉద్యోగులు చూపించిన తెగువే దానికి నిదర్శనం. అంత భయంకరమైన పరిస్థితుల్లో ఏ ఉద్యోగి కూడా తమ ప్రాణాలను లెక్క చెయ్యకుండా తమ హోటల్‌లోని 1500 మందికి పైగా అతిథులను కాపాడారు. ఆ ప్రయత్నంలో భాగంగా ఎంతో మంది ఉద్యోగులు ప్రాణాలను సైతం కోల్పోయారు. టాటాను 10000 కోట్ల రూపాయల విలువైన సంస్థని తన నాయకత్వంలో 23 లక్షల కోట్ల రూపాయల విలువైన వ్యాపార సామ్రాజ్యంగా మార్చారు. ఇప్పుడు టాటా అడుగుపెట్టని రంగం అంటూ లేదు. ఏకంగా 96కి పైగా వ్యాపారాలను నడుపుతుంది ఈ సంస్థ. ఇంత పెద్ద పారిశ్రామిక వేత్త అయినప్పటికీ అయన లైఫ్ స్టైల్ చాలా సింపుల్‌గా ఉంటుంది. మీడియాకి మీటింగ్‌లకు దూరంగా ఉంటారు. కనీసం ఒక బిజినెస్‌మాన్‌కి ఉండవలసిన కనీస గర్వం, అహంకారం కూడా లేని వ్యక్తి. వీటన్నిటికి మించి తరతరాల నుంచి టాటా అంటే విలువలు పాటించే ఒక బ్రాండ్ అనే నమ్మకాన్ని ఇప్పటికీ ప్రజల మనస్సులో నిలపటంలో 100 శాతం విజయాన్ని సాధించారు. డబ్బు పరంగా అయన గొప్ప ధనవంతుడు కాకపోవచ్చు. కానీ మంచితనంలో ఆయన అపరకుబేరుడు. అందుకే భారతీయులందరు ఇష్టపడే గౌరవించే బిజినెస్ మాన్‌గా రతన్ టాటా నిలిచిపోయారు. 1961లో టాటా స్టీల్స్ కంపెనీలో ఒక సాధారణ ఉద్యోగిగా రతన్ టాటా తన కెరీర్ ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదిగి సరిగ్గా 30 సంవత్సరాలకు అదే కంపెనీకి చైర్మన్ అయ్యారు. టాటా గ్రూప్ చరిత్రలో అత్యంత శక్తివంతమైన చైర్మన్‌గా రతన్ టాటా ఆధ్వర్యంలోనే టాటా గ్రూప్ ఒక అంతర్జాతీయ బ్రాండ్‌గా ఎదిగింది. టెట్లీ జాగ్వార్ ల్యాండ్ రోవర్, కోరస్ స్టీల్స్ లాంటి సంస్థలను టాటా గ్రూపులో విలీనం చేసుకున్నారు. ఆయన తన ఆస్తిలోంచి సుమారు 60 నుంచి 65 శాతం సేవా కార్యక్రమాలకు ఖర్చు పెట్టేవారు. యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు దాదాపు 30 స్టార్ట్ కంపెనీలలో ఇన్వెస్ట్ చేశారు. వాటిలో చాలా వరకు నేడు సక్సెస్ బాట అందుకున్నాయి. ఉప్పు నుంచి సాఫ్ట్ వేర్ వరకూ, సబ్బు బిళ్ల నుంచి విమానాల వరకు విస్తరించిన టాటాల వ్యాపార సామ్రాజ్యానికి ఆయన వేసిన బాట అనితర సాధ్యమైనదని చెప్పవచ్చు. 86 సంవత్సరాల రతన్ టాటా నిష్క్రమణ భారత వ్యాపార ప్రపంచానికి తీరని లోటు. రతన్ టాటా నిష్క్రమించడంతో దాతృత్వం పట్ల నిబద్ధతతో నిర్వచించబడిన శకానికి ముగింపు పలికింది. దాతృత్వం, సమాజ అభివృద్ధికి టాటా అంకితభావం లక్షలాది మంది జీవితాలను తాకింది. విద్య నుండి ఆరోగ్య సంరక్షణ వరకు తన కార్యక్రమాలు లోతైన ముద్రను మిగిల్చాయి. నైతికంగా వ్యాపారం చేయడం తప్ప మరో మార్గం లేదని టాటా చూపించారు. నైతిక నాయకత్వం, సామాజిక బాధ్యత, ఆవిష్కరణల పట్ల తిరుగులేని నిబద్ధతకు నిలువెత్తు రూపం రతన్ టాటా. ఆయన మరణం ఎప్పటికీ పూరించలేని శూన్యాన్ని మిగిల్చింది. కానీ తాను మిగిల్చిన వారసత్వం ఆవిష్కరణ, కరుణ, శ్రేష్ఠత వంటివి నిబద్ధతతో నడిచే మెరుగైన భారతదేశాన్ని నిర్మించడానికి తరాల వ్యవస్థాపకులకు స్ఫూర్తినిస్తాయి. ఆయన గర్వపడేలా భారతీయ భవిష్యత్తును సృష్టించడం ద్వారా ఆయన జ్ఞాపకాన్ని గౌరవిద్దాం.

# అభివృద్ధి బాటలో ప్రభుత్వం!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం వంద రోజుల పాలనను ఇటీవలే పూర్తి చేసుకుంది. అగాధంలో కూరుకుపోయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే, గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన వ్యవస్థలను పటిష్టం చేస్తూ ప్రజలకు వీలైనంతగా మేలు చేస్తూ జనరంజక ప్రజా పాలన ఇచ్చామని అధికార పక్షం సంతృప్తి వ్యక్తం చేస్తోంది. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల్లో నెరవేర్చాలంటే ఏ ప్రభుత్వానికైనా అల్లావుద్దీన్ అద్భుత దీపం కావాలి. రూ.10 లక్షల కోట్లు అప్పులు, లక్ష కోట్లు బకాయిలు వారసత్వంగా సంక్రమించిన క్లిష్ట పరిస్థితిలో అధికారం చేపట్టిన చంద్రబాబు నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చే విధంగా డీఎస్సీ నోటిఫికేషన్, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, సామాజిక పెన్షన్లను రూ.4000 లకు పెంచడం, నైపుణ్య గణన, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై మొదటి ఐదు సంతకాలు చేయడం ద్వారా అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి సమాన ప్రాధాన్యత ఇచ్చారు. నిజానికి ఏ ప్రభుత్వ పని తీరును కూడా మొదటి వంద రోజుల్లో బేరీజు వేయడం సబబు కాదు. ఎందుకంటే మంత్రివర్గ కూర్పు, అధికారుల ఎంపిక, ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడం, పాలనలో ప్రాధాన్యతలను గుర్తించడం, నామినేటెడ్ పదవులను భర్తీ చేయడానికే మూడు నెలలు చాలవు. తన పాలన చరమాంకంలో మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న మాట తప్పడమే కాక తనకు ముందు టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ భృతిని ఆపేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది. మరోవైపున ఎన్డీయే ప్రభుత్వం జారీచేసిన డీఎస్సీ నోటిఫికేషన్, పైలట్ ప్రాజెక్టుగా నైపుణ్య గణనను మంగళగిరి నియోజకవర్గంలో ప్రారంభించడం, పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టే విధంగా ఆకర్షించడం ద్వారా నిరుద్యోగ యువతకు భరోసా కల్పించేందుకు చేస్తున్న కృషిని విమర్శించడం హాస్యాస్పదం.

సామాజిక పెన్షన్ల విషయానికి వస్తే వైకాపా హయాంలో విడతల వారీగా పెంచి నాలుగున్నరేళ్లకు పెన్షన్ రూ.3000 చేసి 63 లక్షల మందికి ఇస్తే, ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం 2024 ఏప్రిల్‌లో హామీ ఇచ్చిన నాటి నుండే వర్తించే విధంగా ఒకేసారి ఒక్కొక్కరికి రూ.7000 (పెంచిన పెన్షన్ 4000,బకాయిలు 3000) మొత్తం రూ.4800 కోట్లు 65.18 లక్షల మంది పేదవారికి పంపిణీ చేయడం ఎలా మోసం అవుతుంది. రైతులకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి అంటున్నారు. ఇక పంటల బీమా విషయానికి వస్తే విపత్తులతో నష్టపోయే రైతులకు ఉదారంగా సాయం చేయడం మాని, పంట నష్ట పరిహారాన్ని తగ్గించి ఇచ్చే కప్ అండ్ క్యాప్ (80-110) బీమా విధానాన్ని (ఇందులో రూ.100 ప్రీమియం కడితే పంట నష్టానికి రూ.110 మించి పరిహారం ఇవ్వరు) ఎంచుకుని రైతాంగాన్ని దారుణంగా వంచించిన గత వైకాపా ప్రభుత్వ పెద్దలకు ఇప్పుడు పంటల బీమా విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు ఉందా? వైసీపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రైతులకు పెట్టిన బకాయిలు రూ.1674.47 కోట్లు, ఆరోగ్యశ్రీకి పెట్టిన బకాయిలు రూ.1600 కోట్లలో ఇప్పటి వరకు రూ.700 కోట్లు, నీరు-చెట్టు బకాయిలు రూ.256 కోట్లు, రాజధాని కౌలు రైతుల బకాయిలు రూ.400 కోట్లు, పేదల గృహ నిర్మాణ బకాయిలు రూ.50 కోట్లు ఎన్డీయే ప్రభుత్వం చెల్లించింది. ఇంటింటికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం దీపావళి నుండి అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల ఆకలి బాధ తీర్చుతున్నారు. విద్యుత్ చార్జీలు పెంచమన్న హామీకి కట్టుబడ్డారు, ఉచిత ఇసుక విధానాన్ని పునరుద్ధరించారు. గ్రామ పంచాయతీలకు రూ.1452 కోట్లు నిధులు జమ చేయడంతో పాటు ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించారు. పోలవరం, అమరావతి నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులు సాధించారు. జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని స్థితి నుండి ప్రభుత్వ ఉద్యోగులు నెలలో మొదటి తేదీనే జీతాలు అందుకుంటున్నారు.



ఇటీవల వరదల వల్ల నష్టపోయిన వారికి రూ.602 కోట్ల నిధులతో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ గైడెలైన్స్ ప్రకారం ఇవ్వాల్సిన దానికంటే అదనంగా ప్రభుత్వం సాయం చేసింది. తన పాలనానుభవం, పట్టుదల, కృషితో చంద్రబాబు నాయుడు క్రమంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడానికి నిరంతరం శ్రమిస్తున్నారనేది జగమెరిగిన సత్యం. జగన్మోహన్ రెడ్డి పాలనలో భ్రష్టుపట్టిన అధికార వ్యవస్థను సంస్కరించి, దిగజారిన శాంతిభద్రతలను పునరుద్ధరించి, రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తి స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని .. అదే సమయంలో తప్పు చేసిన అధికారులను చట్టం ముందు నిలబెడతామని అధికార పక్షం స్పష్టం చేస్తోంది. చంద్రబాబు .. ఆయనంతే ..మారడు అనే వారికి ఇటీవల ఒక్కసారిగా ఇరవైకి పైగా నామినేటెడ్ పదవులు భర్తీ చేయడం, మిగిలిన వాటిని కూడా త్వరలో భర్తీ చేయడానికి నిర్ణయించడం విస్మయం కలిగించింది. గత ప్రభుత్వం నుండి వారసత్వంగా సంక్రమించిన ఎన్నో సవాళ్లను దీటుగా ఎదుర్కొంటూ, అనుకోని విపత్తుల్ని సమర్థంగా అధిగమిస్తూ, రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు దూసుకెళ్తున్నారు. వరద కష్టాల్లోంచి ప్రజలను బయట పడేయడంలో చంద్రబాబు చూపిన విజన్, పాలన విపత్తు నిర్వహణలో భావితరాలకో పాఠం. వంద రోజుల్లోనే సకారాత్మకమైన తన మార్కు పాలన చూపిన నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశిద్దాం.

# హస్తాన్ని దెబ్బకొట్టిన ఆప్

హర్యానాలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ము లాటలు, పదవీ లాలస కాంగ్రెస్‌ను అనూహ్యంగా దెబ్బతీశాయి. ఆమ్ ఆద్మీ పార్టీతో పొత్తు కుదరకపోవటం ఉభయ భ్రష్టత్వం కలిగించింది. ఆప్ ఒక్క సీటు కూడా సాధించలేక పోయింది. కానీ కాంగ్రెస్ అభ్యర్థులు చాలా నియోజకవర్గాల్లో కేవలం 1000 ఓట్ల తేడాతో ఓడిపోవడానికి ఆప్ కారణమైంది. పదేళ్ల తర్వాత మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కన్న కలలు... కల్లలయ్యాయి. ఆ పార్టీకి గెలుపునకు దోహదపడగల రైతులలో ప్రభుత్వ వ్యతిరేకతను, రెజ్లర్ల పోరాటాన్నీ, 10 ఏళ్ల బీజేపీ పాలనపై ఉండే తీవ్ర ప్రభుత్వ వ్యతిరేకతను తన విజయంగా మలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైంది. ఈసారి గెలుపు ఖాయం అనుకున్న చోటే వ్యూహాత్మక తప్పిదాల వల్ల కాంగ్రెస్ మళ్లీ తలవంచింది. ఈ ఓటమి అటు కాంగ్రెస్‌కి, ఇటు ఆప్‌కి కూడా గుణపాఠమై నిలిచింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ మూడోసారి అధికారాన్ని కైవసం చేసుకుంది. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన మొదట్లో కాంగ్రెస్ అనుకూలంగా ఫలితాల సరళి కనిపించింది దీంతో సంబరపడిన కాంగ్రెస్ కార్యకర్తలు జిలేబీలు పంచుకున్నారు. కానీ కాంగ్రెస్ సంబరాలపై నీళ్లు చల్లుతూ బీజేపీ అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ మ్యాజిక్ ఫిగర్‌ను దక్కించుకుని విజయ బావుటా ఎగిరేసింది. 90 సీట్లకు గాను బీజేపీ 48 సీట్లు దక్కించుకుంది. కాంగ్రెస్ పార్టీ 35 సీట్లకే పరిమితమైంది. స్వతంత్రులు ముగ్గురు, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్‌ఎల్‌డీ) నుంచి ఇద్దరు విజయం సాధించారు. కాగా ఆప్ ఎన్నికల సభల్లో కోతలు కోసినా ఖాతా తెరవలేదు. 2022 ఎన్నికల్లో బీజేపీ 41 సీట్లు గెలుచుకుంటే, ఈసారి 7 స్థానాలను అదనంగా పెంచుకొని తన సత్తా చాటింది. అలాగే గత ఎన్నికల్లో కాంగ్రెస్ 28 సీట్లు గెలవగా ఈసారి మరో 9 స్థానాలు ఎక్కువ వచ్చాయి. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 పైగా సీట్లను పొంది ఒంటరిగా ఘనవిజయం సాధించి, అధికారంలోకి వస్తుందని ఎగ్జిట్ పోల్ సంస్థలు అంచనాలు వేశాయి. అలాగే ఈ సారి కూడా ఈ పేరు మోసిన సంస్థలే చేసిన ఎగ్జిట్ పోల్స్ హర్యానాలో కాంగ్రెస్ ఘన విజయం సాధించి, అధికారంలోకి వస్తుందని అంచనా వేశాయి. కాంగ్రెస్‌కు 50 నుంచి 70 సీట్లు రావచ్చని కూడా జోస్యం చెప్పాయి. కానీ, అనూహ్యంగా ఎగ్జిట్ పోల్స్ అంచ నాలు తలకిందులు చేస్తూ బీజేపీ మరోసారి అధికారాన్ని దక్కించుకుంది. ఎగ్జిట్ పోల్ అంచనాలు శాస్త్రీయంగా జరగాలి. ఉగాది పురాణ శ్రవణంలో రాశి ఫలితాలు తమకు ఆతిథ్యం, అవకాశం ఇచ్చిన రాజకీయ పార్టీలకు అనుకూలం గా జోస్యం చెప్పినట్లు ఉండకూడదు. ప్రజలు కూడా వాటి ఊహల అంచనాలపై భ్రమలు తొలగించుకుంటే మంచిది. దశాబ్దకాలం తర్వాత జమ్మూ కశ్మీర్‌లో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూ కశ్మీర్ ప్రజలు ఇండియా కూటమికి ఘనవి జయం చేకూర్చారు. మొత్తం 90 స్థానాల్లో 49 స్థానాలను ఇండియా కూటమి గెలుచుకుంది. త్వరలో మరోసారి ఫరూక్ అబ్దుల్లా కుమారుడు ఒమర్ అబ్దుల్లా సీఎంగా అధికారాన్ని చేపట్టనున్నారు. ఈ సారి బీజేపీ ఏ పార్టీతో పొత్తులు లేకుండా మొదటిసారి ఒంటరిగా అధికారంలోకి రావాలని భావిం చింది. కానీ ఈ సారి కేవలం 29 సీట్లకే పరిమితమైంది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ 42 స్థానాలను కైవసం చేసుకుని ఘనంగా తన సత్తా చాటుకుంది. అయితే ఇండియా కూటమిలో ప్రధాన భాగస్వామి కాంగ్రెస్‌కు మాత్రం చేదు అనుభవాలే మిగిలాయి. ఆ పార్టీ కేవలం 6 సీట్లనే గెలుచుకుంది. నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు ఉన్నప్పటికీ కేవలం ఆరు స్థానాలే గెలుచుకోవటం ఆ పార్టీ దుస్థితిని తెలియజేస్తుంది. అలాగే 2014లో బీజేపీతో కలిసి అధికారాన్ని చేపట్టిన పీడీపీ ఈసారి దారుణ పరాభవాన్ని చవిచూసింది. పోయినసారి 28 సీట్లు గెలిచిన ఆ పార్టీకి ఇప్పుడు కేవలం 3 స్థానాలే దక్కాయి. ఇండియా కూటమి భాగస్వామిగా ఉన్న సీపీఎం ఒక స్థానాన్ని దక్కించుకోగలి గింది. స్వతంత్ర అభ్యర్థులూ, వేర్పాటువాద శక్తులకు అను కూల నాయకులు కూడా పెద్దగా ఈ ఎన్నికల్లో తమ ప్రభావం చూపలేకపోయారు. మొత్తానికి ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రం ఒకే ఒక సీటు గెలుచుకొని తన ఉనికిని చాటింది. జమ్మూ కశ్మీర్‌లో తన సంక్షేమ పథకాల ద్వారా అధికారం చేపట్టాలని పెద్దఎత్తున అనేక ఎత్తుగడలు వేసి ప్రయత్నించినప్పటికీ ఓటర్లు చైతన్యంతో ఓటు వేసి బీజేపీని ప్రతిపక్షానికే పరిమితం చేశారు. ఆ పార్టీ 62 స్థానాల్లో పోటీ చేసి కేవలం 29 స్థానాల్లో మాత్రమే గెలవగలిగింది. 2014లో బీజేపీ 25 సీట్లు గెలిచింది. ఇప్పుడు మరో 4 సీట్లు అదనంగా గెలుచుకోగలి గింది. అయితే ఈ గెలుపు కూడా కేవలం జమ్మూ ప్రాంతానికే పరిమితమైంది. బీజేపీ గెలిచిన 29 స్థానాలు కూడా ఇక్కడ గెలుచుకున్నవే కావడం గమనార్హం. ఇక కశ్మీర్ లోయలో బీజేపీ ఒక సీటును కూడా గెలుచుకోలేకపోయింది. కాశ్మీర్ ప్రాంతంలో 20 మందికి పైగా బీజేపీ అభ్యర్థులు పోటీచేస్తే వారు కనీసం డిపాజిట్లు కూడా దక్కించుకోలేకపోయారు.

### బీఎస్ఎన్ఎల్‌ని ఎలా దిగజార్చారంటే..

సరసమైన ధరలలో సార్వత్రిక నాణ్యత గల సేవలందించాలనే ప్రాథమిక లక్ష్యంతో టెలికాం కమిషన్ 1988లో, శ్యాం పిట్రోడా అధ్యక్షతన ఏర్పడింది. టెలికాం పాలసీకి చెందిన ఈ లక్ష్యాన్ని అప్పటి టెలికాం డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు అసాధారణ రీతిలో సాధించారు. దేశంలోని ప్రతి మూలలో పూర్తిగా స్వదేశీ సి.డాట్ ఎక్స్ఛేంజీలను వ్యవస్థాపించడం ద్వారా ఈ లక్ష్యం చాలా వరకు సాధించబడింది. దేశవ్యాప్తంగా సి.డాట్ ఎక్స్ఛేంజీల విస్తరణ, దేశంలోని మారుమూల అందుబాటులో లేని ప్రాంతాలలో స్థిర లైన్ టెలికాం సేవలను అందించడమే కాకుండా టెలికాం సాంద్రతను విస్తృతంగా పెంచింది. 1995లో జాతీయ టెలికాం పాలసీ అమలులోకి వచ్చినప్పుడు టెలికాం సేవల ప్రైవేటీకరణ జరిగింది. ఢిల్లీ, ముంబై జంట నగరాలు మాత్రమే ఎంటిఎన్ఎల్ అధికార పరిధిలో ఉన్నాయి అప్పుడే ప్రభుత్వం ఎయిర్‌టెల్, రిలయన్స్ వంటి ప్రైవేట్ ఆపరేటర్ల మొబైల్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్రైవేట్ ఆపరేటర్‌లు భారీ మొబైల్ సెగ్మెంట్ మార్కెట్‌ను స్వాధీనం చేసుకునే వీలు కల్పించేందుకు అవకాశం ఇచ్చింది. అయితే, మొబైల్ సేవలను ప్రారంభించేందుకు ప్రభుత్వం తన సొంత కంపెనీ అయిన ఎంటిఎన్ఎల్‌ని అనుమతించలేదు. 1998లో టెలికాం ఉద్యోగుల సంఘాలు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించినప్పుడు, ముంబై, ఢిల్లీలో మొబైల్ సేవలను ప్రారంభించడానికి ఎంటిఎన్ఎల్‌కి లైసెన్స్ ఇవ్వాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేసింది. ప్రైవేట్ ఆపరేటర్లు - ఎయిర్‌టెల్, రిలయన్స్ 2000 సంవత్సరంలో మొబైల్ సేవలను ప్రారంభించడానికి అనుమతించబడ్డాయి, కానీ 2002 వరకు మొబైల్ సేవలను ప్రారంభించడానికి ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్‌కి లైసెన్స్ ఇవ్వలేదు. 2002 సంవత్సరంలో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు మొబైల్ సేవలను ప్రారంభించడానికి అనుమతించడంలో జాప్యంపై తీవ్రంగా నిరసన తెలుపడంతో మొబైల్ సేవలను ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతించవలసి వచ్చింది. మొబైల్ రంగంలో బీఎస్ఎన్ఎల్ ప్రవేశించడంతో, ప్రైవేట్ ఆపరేటర్లు వసూలు చేసే అవుట్‌గోయింగ్ కాల్‌కు నిమిషానికి రూ. 15 రూపాయలు ఇన్‌కమింగ్ కాల్‌కు 8 రూపాయలు టారిఫ్‌లు మూడు నిమిషాలకు రూ.2.40కి పడిపోయాయి.. టెలికాం రంగంలో ఈ అద్భుతమైన, సంచలనాత్మక పురోగతి బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల్లో ప్రవేశంతో మాత్రమే వచ్చింది.

2006 సంవత్సరంలో మొబైల్ విభాగంలో ఎయిర్‌టెల్ మార్కెట్ వాటా 19% కాగా, మొబైల్ విభాగంలో బీఎస్ఎన్ఎల్ వాటా 18%తో పోటీలో ఉండేది. బీఎస్ఎన్ఎల్ మొబైల్ విభాగంలో 2007 సంవత్సరం వరకు వేగంగా ఎదుగుతుండగా, 45.5 మిలియన్ల మొబైల్ లైన్లను అందించడానికి పరికరాల సేకరణ కోసం ప్రతిష్టాత్మకమైన టెండర్‌ను అప్పటి టెలికాం మంత్రి ఏకపక్షంగా రద్దు చేయడంతో బీఎస్ఎన్ఎల్‌కి ఘోరమైన దెబ్బ తగిలింది. మొబైల్ పరికరాల తీవ్రమైన కొరత కారణంగానే, నమ్మశక్యం కాని వేగంతో అభివృద్ధి చెందుతున్న బిఎస్ఎన్ఎల్ కుప్పకూలి అప్పటి నుండి కోలుకోలేకపోయింది.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## ఆటపాటలతో అలరించిన అలనాటి విద్యార్థులు.

**అగ్నిధారన్యూస్ కమాన్ పూర్ :** ఆటపాటలతో అలనాటి విద్యార్థులు అలరించారు. పాఠశాల నాటి ముచ్చట్లతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 21 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో చదివిన విద్యార్థినీ విద్యార్థులు అందరు కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వహించుకున్నారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ లో గల మాతృశ్రీ విద్యాలయంలో 2003లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఏకమై కమాన్ పూర్ మండల కేంద్రంలోని కేవిన్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. భోజరాజు శ్రీనివాస్ సాంబయ్య భూపెల్లి మల్లేష్ ఆరేపల్లి శంకర్ జంగేపల్లి రాజేష్ కే కిషన్ లను మెమొంటో అందజేసి శాలువతో సన్మానించి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే అలనాడు పాఠశాలలో చేసిన అల్లర్లను ఒకే వేదికపై పంచుకున్నారు. ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు పనులను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులు వారికి ఉన్న అనుబంధంతో ఒక్కొక్కరిని పేరుపేరునా పిలిచి పలకరించారు. ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ముగిసింది. ఈ కార్యక్రమంలో మతిన్ ఖాన్ ( మురాద్ ఖాన్ ) దండే రమేష్ ,గడ్డి సతీష్, ఉప్పుల నాగరాజు ,వహీదా, మంజుల, శ్యామల ,సుమలత, వనిత ,కల్పన, చంద్రమౌళి ,ఆంజనేయులు, మాచర్ల సంతు ,నిమ్మతి శ్రీనివాస్, శ్వేత, అద్వాలమహేందర్, రాజేందర్ ,దండే శారద, బొడ్డుపల్లి సాగర్, తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి 1,16,000 రూపాయలు ఆర్థిక సాహాయం

## చారి టబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పసుల శివ అనే యువకుడు కొద్దికాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషాద వార్త తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ చైర్మన్, తలకొండపల్లిమాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ తాజా మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ తో కలిసి పసుల శివ కుటుంబానికి 1,16, 000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అదేవిధంగా, పసుల శివ ఇద్దరు పిల్లల చదువుల బాధ్యత తను స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు, తద్వారా మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామం మొత్తం విషాద ఛాయలో మునిగిపోయారు. ఈ సందర్భంలో గ్రామ ప్రజలు, టిఆర్ఎస్ కార్యకర్తలు కూడా కుటుంబానికి తమ మద్దతు తెలియజేస్తూ సంఘీభావం తెలిపారు. గ్రామ బిఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# సొంతగడ్డపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దసరా వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పుట్టి పెరిగిన గ్రామంలో దసరా పండగ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన నాగర్‌కర్నూలు జిల్లా వంగూరు మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో జన్మించారు. ముఖ్యమంత్రి కాకమునుపు కూడా ఆయన ఈ గ్రామంలో జరిగే దసరా వేడుకలకు హాజరయ్యే వారు. ఇప్పుడు తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో రావడంతో గ్రామ ప్రజలందరూ పండగ చేసుకుంటున్నారు. ఇదే తమకు అసలైన పండగ అని గ్రామస్థులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి హోదాలోఒక ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నేత తమ గ్రామంలో జన్మించడం తమ అదృష్టమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ ఈ గ్రామానికి వస్తారని తెలిసి వారంరోజుల ముందు నుంచే ఆ గ్రామంలో రోడ్లు అభివృద్ధి చేశారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హెలికాప్టర్ లో కొండారెడ్డిపల్లి గ్రామానికి చేరుకోవడంతో గ్రామ ప్రజలు అందరూ సాదరంగా స్వాగతం పలికారు. బోనాలు, కోలాటాలతో గ్రామ ప్రజలు రేవంత్ రెడ్డికి హెలి ప్యాడ్ నుంచి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివబుద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపనలను చేయనున్నారు. కార్యక్రమంలో, ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అగ్రి క్లినిక్ యూట్యూబ్ పోస్టర్ ఆవిష్కరణ




## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణం లో శివ అగ్రి క్లినిక్ యూట్యూబ్ 2లక్షల అభిమానుల మైలురాయి పై పోస్టర్ ఆవిష్కరించిన కల్వకుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ్ రెడ్డి ,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ , పట్టణ పురపాలక చైర్మన్ ఏద్మ సత్యం,నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



## - కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు

**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బోయినపేట పరిసరాల్లో ఆదివారం ఈత చెట్టు పైనుండి క్రింద పడిన గీతా కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి.

గంగాపూర్ గ్రామానికి కి చెందిన తాటి శంకర్ గౌడ్ (55) ఈత కల్లు తీస్తుండగా ఈ ప్రమాదం జరుగగా తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ దవాఖానా కు తరలించారు.

# సామాజిక సేవలో యూవత ముందుండాలి.



**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి జిల్లా)** జహీరాబాద్ నియోజకవర్గ ము,స్థానిక జహీరాబాద్ ప్రభుత్వ ఆవరణలో అభాగ్యులకు బట్టలు,దుప్పట్లు అందించిన చేసిన సంఘసేవకులు. మనం ప్రతి నిత్యం చాలా మందిని రోడ్లపై న,విధుల్లో ,దవాఖానల్లో ఎంతో మంది ఎవరు దిక్కు లేని చాలా మందిని చూస్తాము. ఇక నుండి ఎక్కడైనా మనకు ఇలాంటి వారు తరసపడిన దయచేసి కొద్దిగా అన్నమొ, లేదా కొన్ని పండులో ,అవకాశం ఉంటే బట్టలు ఇవ్వండి. చిన్న ఇలాంటి సేవలు చెయ్యండి,అవకాశం ఉంటే మన పిల్లతో వీళ్లకు అన్నం ఇప్పించండి మానవత విలువలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో కొంతలో కొంత సేవ చెయ్యడం,మన పిల్లకు కూడా ఈ లాంటి సేవల్లో భాగస్వామ్యం చెయ్యడం ఎంతైనా మంచిది అని ప్రముఖ కవి,సామాజిక సేవకుడు డా. పెద్దగొల్ల నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు,డా. శివశేకర్, జై సింగ్ టీచర్,సంగమేశ్వర్, మొహమ్మద్ ఫహీం,రెహన్ లు పాల్గొన్నారు.

# విజేత గా ఛాలెంజర్ టీంకి ప్రథమ బహుమతి అందజేత

## బి ఆర్ ఎస్ నాయకుడు రమేష్ గౌడ్

**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి) :** వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా అజిలాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మొదటి సీజన్ లో ఈ రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజేతగా రాయల్ చాలెంజర్స్ అజిలాపూర్ టీం గెలుపొందారు.

రన్నర్ గా సన్ రైజర్స్ టీం వాళ్లు గెలుపొందారు. విజేత టీం కి 15 వేల నగదు బహుమతి సిద్ధగోని రమేష్ గౌడ్ మరియు ద్వితీయ బహుమతి గా 10 వేల నగదు బహుమతి సల్వాది సత్తయ్య గారు అందించారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో పలువురు దసరా శుభాకాంక్షలు శనివారం తెలియజేశారు. మంథని నుండి హైదరాబాద్ వెళుతున్న సమయంలో కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో ఇనగంటి రామారావు హర్ష ఎల్లయ్య తూండ్ల కనకయ్య బొజ్జ సతీష్ ఓదెలు యాదవ్ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# ముగిసిన కె పి ఎల్ 2క్రికెట్ పోటీలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** వెల్దండ మండలం కొట్ర గ్రామంలో దసరా పండుగ సందర్భంగా యువకులు గ్రామానికి చేరుకుని వారం రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీలు నేటి తో ముగియడం జరిగింది. టోర్నమెంట్ ఫైనల్ లో11 బుల్లెట్స్ ప్రత్యర్థి జట్టు తో 35 పరుగులు తేడాతో ఘన విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకుంది ఫైనల్లో ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన 11 బుల్లెట్స్ 75 పరుగుల టార్గెట్ ఇవ్వడంతో ప్రత్యర్థి జట్టు 35 పరుగులకే ఆల్ అవుట్ అయింది. టోర్నమెంట్ నిర్వాహకులు పొనుగోటి వెంకటేశ్వరరావు చేతులమీదుగా ప్రైజ్ మనీ 8000 రూపాయలు 11 బుల్లెట్స్ టీంకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు క్రీడా కారుల పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పసుల శివ మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంఘీభావం తెలిపారు మృతుని తండ్రికి 3000/ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి కి పూష్ప గుచ్చం తో స్వాగతం తెలిపిన ఆశాదీప్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో దసరా వేడుకల్లో గ్రామ ప్రజలతో కలిసి పాల్గొనడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆషాదీప్ రెడ్డి పుష్ప గుచ్చంతో ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా తాండ్ర గ్రామ అభివృద్ధికి మరియు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల నిర్మాణానికి 5 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు రేవంత్ రెడ్డి కి ఆశాదీప్ రెడ్డి గారు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య మంత్రి అయిన తరువాత తమ సొంత ఊరైన కొండారెడ్డిపల్లి కి ఈ రోజు దసరా సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.

సోమవారం 14 అక్టోబర్ 2024
అగ్నిధార

# దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే





**అగ్నిధారన్యూస్,( రామగుండం),** నియోజకవర్గంలో పలుచోట్ల ప్రతిష్టించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజులు భక్తుల పూజలు అందుకొని గంగమ్మ ఒడిలోకి తరలివెళ్తున్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవీ కృపా కటాక్షం అందరకి ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రామగుండం ఈ ప్రాంత అభివృద్ధి కొరకు చేస్తున్న సేవలో దుర్గామాత ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. అనంతరం పలువురు కమిటీ సభ్యులు కాలువలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ టార్చ్ రిలే విజయవంతం చేయండి..



### పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్

**అగ్నిధార న్యూస్,సుల్తానాబాద్,అక్టోబర్-13 ( ):**సీఎం కప్ టార్చ్ రిలే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి డివైఎస్ ఓ సురేష్ అన్నారు.సీఎం కప్ టార్చ్ రిలే అక్టోబర్-14 సోమవారం పెద్దపల్లి జిల్లాలోకి ప్రవేశించడం జరుగుతుందని, ఉదయం 9 గంటలకి సుల్తానాబాద్ శాస్త్రి నగర్ నుండి ప్రారంభమై ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ సుల్తానాబాద్ వరకు టార్చ్ రిలే నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడా సంఘాలు, క్రీడా అభిమానులు, క్రీడా పోషకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్

### - బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**అగ్నిధార న్యూస్ మంథని :** అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటు ఉండటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి.ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబ సభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉండలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేకం ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని మండలం రచ్చపెల్లి గ్రామానికి చెందిన అబ్బెజు సముద్రమ్మ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు.ఈ క్రమంలో ఇటీవల సముద్రమ్మ మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు.దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. ఆదివారం ఆ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదనే ఆలోచనతో ముక్తి ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# అభివృద్ధికి ప్రతిరూపమే అశోక విజయదశమి


### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్ లు



**అగ్ని ధారా న్యూస్,( రామగుండం) :** భారతదేశంలో సామ్రాట్ అశోక చక్రవర్తి చేసిన అభివృద్ధికి ప్రతిరూపమే విజయదశమి పండుగ వచ్చిందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు , సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్ లు అన్నారు. ఈ మేరకు శనివారం పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో 2568 వ అశోక విజయదశమిని పురస్కరించుకొని అశోకుడి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామ్రాట్ అశోకుడి జీవిత చరిత్రను వివరించారు.

అఖండ భారతంలో అశోకుడు కలింగ యుద్ధం తరువాత లక్షలాది మంది మరణాని చూసి పశ్చాత్తాపం చెందాడన్నారు. అప్పుడు అక్కడే ఉన్న బౌద్ధభిక్షువు యుద్ధ ధర్మం బోధించారని, రణరంగంలో రెండు వైపులా ప్రాణ నష్టం జరుగుతుందని, ప్రజలు దుఃఖానికి గురవుతారని, నీవే మారాల్సిన అవసరం ఉందని అశోకుడికి బోధించారని తెలిపారు. నేను అనే అహం విడనాడి రాజ్య కాంక్షనుంచి బయటపడాలని చెప్పారన్నారు. అశోకుడు ఆ రోజు నుంచి ఆయుధాలను విడనాడుతున్నానని ఆ భిక్షువు కాళ్లమీద ఆయుధాలను పెట్టి ఇకముందు నేను బతికినంతకాలం నా వంశం వాళ్లు ఆయుధాలు చేపట్టబోమని శపథం చేసి బౌద్ధదమ్మాన్ని స్వీకరించారని గుర్తు చేశారు. ఆ రోజు నుంచి అశోకుడు బుద్ధుడు చెప్పిన ధర్మాలను పాటిస్తూ, యుద్ధ ఖైదీలను విడుదల చేయటం, రహదారులు నిర్మించటం, చెట్లు నాటటం, బావులు తవ్వటం, దేశంలో మొదటిసారి పశు వైద్యశాలలను ప్రారంభించారని తెలిపారు. అప్పటినుండి దేశంలో ప్రజలంతా అశోక విజ యదశమిని ఘనంగా జరు పుకునే వారని తెలిపారు .అశో కుడు మరణించిన తరువాత వారి వారసుడు ఆఖరి మౌర్య రాజైన బృహద్రదుణ్ణి బ్రాహ్మణ సేనాని పుష్యమిత్ర శుంగుడు హత్య చేసి రాజ్యాన్ని హస్తగతం చేసుకునేంత వరకూ అశోక విజయ దశమి అహింసోత్సవ ంగానే జరిగిందన్నారు. ఆ తర్వాత వైదిక పాలకులు వచ్చి, ఆయుధ పూజలు మొదలు పెట్టారని. ఆ తర్వాత బౌద్ధం క్రమేపీ క్షీణించడంతో అశోక విజయ దశమి ప్రాధాన్యతను పోగొట్టుకుందని ఆవేదన చెందారు. మరలా ఆధునిక కాలంలో దాదాపు 12 వందల సంవత్సరాల తర్వాత చరిత్రలో మరుగున పడిన ఆ మహా మానవీయ విజయ దశమి చరిత్రని ఆధునిక బోధిసత్త్వుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బైటకు తీశారనితెలిపారు. 1956, అక్టోబర్ 14న నాగపూర్‌లో విజయ దశమి రోజున ఆరు లక్షల మందితో డాక్టర్ అంబేద్కర్ బౌద్ధ దీక్ష తీసుకోవడంతో అశోక విజయ దశమిని పునఃప్రారంభించడం జరిగిందన్నారు. ఈ విజయదశమిని అశోక విజయదశమిగా ప్రకటించి ఇక ఆనాటి నుండి 'అశోక విజయ దశమి' వేడుకలు దేశం నలుమూలలకూ వ్యాపించడం జరిగిందని తెలిపారు. మహారాష్ట్రతోపాటు, ఉత్తర ప్రదేశ్, బిహార్, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో అనేక చోట్ల విజయ దశమి వేడుకలు అశోకుని పేర జరుపుకుంటున్నారన్నారు.శాంతికి కేతనంగా, ప్రేమకు చిహ్నంగా, కరుణకు చిరునామాగా, అహింసకు అజారామర రూపంగా నిలిచే, 'అశోక విజయ దశమిని మనం జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ విజయదశమి బోధిసత్వ బాబా సాహెబ్ ఆశయం 'అశోక ధర్మ విజయానికి సంకేతం'గా నిలిచి, బౌద్ధ భారతానికి స్వాగత గీతాలు పలుకుతుందన్నారు. శాంతికి, సంక్షేమానికి, సమతకి, సమానత్వానికి, మానవత్వానికి, బుద్ధధమ్మానికి, భాతరదేశ కీర్తికి అశోక విజయదశమి ప్రతీక కనుక ఈ అశోక విజయదశమిని దేశ ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, స్వామి, సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, నాసా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవం



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది, ముందుగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేశవ్ బలిరామ్ పంత్ హెడ్గేవార్, భరతమాత, గురూజీ, దుర్గాదేవి అమ్మవారి చిత్రపటాలకు, పలు ఆయుధాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి ఆర్ఎస్ఎస్ గీతాన్ని అలపించి ప్రార్థన చేయడం జరిగింది, ఈ సందర్భంగా ముఖ్య వక్తగా విచ్చేసిన సంఘ ప్రచారక్ (తెలంగాణ ప్రాంత ఉద్యోగి శాఖల ప్రముఖ్) శ్రీ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను డాక్టర్ కేశవ్ బలిరామ్ పంత్ హెడ్గేవార్ 1925సంవత్సరం అధర్మం పై ధర్మం విజయం సాధించిన రోజు విజయదశమి పర్వదినాన స్థాపించడం జరిగింది, కేవలం 8మందితో స్థాపించి నేడు లక్షల మంది స్వయంసేవకులను తయారుచేసిన ఘనత ఆర్ఎస్ఎస్ సొంతమని, దేశంలో ఎక్కడ విపత్కర పరిస్థితులు ఎదురైన మేము ఉన్నామంటూ అందరికి స్వయంసేవకులు స్వచ్ఛందంగా సహాయం చేస్తున్నారని, హిందుధర్మాన్ని, మన సంస్కృతిని కాపాడుతున్నారని, అలాగే స్వయంసేవకులే కాకుండా మన హిందు ధర్మాన్ని,సంస్కృతిని, కాపాడేందుకు ప్రతిఒక్కరు పాటుపడాలని, సెల్ ఫోన్ లు టీవీలు చూస్తూ కాలక్షేపం చేయడం కాకుండా పార్టీలకు అతీతంగా మన ధర్మం, సాంస్కృతి ని కాపాడడం కొరకు పాటుపడాలని, కొంతమంది ఆర్ఎస్ఎస్ అంటే కేవలం మతతత్వం రంగును పూసి విమర్శించడం జరుగుతుంది అని తెలిపారు, ఆర్ఎస్ఎస్ అంటే మిగతా మతాలను కించపరచకుండా తన ధర్మాన్ని,సంస్కృతి ని కాపాడుతుందని, స్వచ్ఛందంగా పలు సేవకార్యక్రమాలు నిర్వహిస్తుందని, అలాగే ప్రతిఒక్కరు కూడా సంఘ శాఖలో పాల్గొని, ఆరోగ్యంగా, మానసికంగా ప్రశాంతంగా వుంటూ, మహనీయుల చరిత్ర తెలుసుకుని, దేశభక్తిని పెంపొందించుకుని అందరం ధర్మం, సంస్కృతి ని కాపాడడం కొరకు పాటుపడాలని సూచించారు, అనంతరం పురవిధులగుండా స్వయంసేవకులు, పెద్దలు, పిల్లలు, యువకులు పూర్తి ఘనవేశ్ తో పథ సంచలన్(రూట్ మార్చ్) నిర్వహించడం జరిగింది.

# ఘనంగా శమీ( జమ్మి )పూజ





**అగ్నిధారన్యూస్,( పెద్దపల్లి ):** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరాధ్య పండగ సద్దుల బతుకమ్మ విజయదశమి పండుగలు పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామాల్లో గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ రోజు గ్రామంలో వేకువ జామున ప్రజలు మేలుకొని భక్తి పారవశ్యంలో మునిగితేలారు. గ్రామంలో ప్రకృతి పరంగా సాహస సిద్ధంగా లభించే గునుగు,తంగెడ, పట్టుకుచ్చులు, బంతి, మొదలగు పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం 6:00 నుండి ఉదయం 4 గంటల వరకు బతుకమ్మలు ఆడిపాడుతూ,మహిళలు పిల్లలు ఆనందంగా గడిపారు. బతుకమ్మలు ఆడుకునే ప్రదేశాలలో కావలసిన ఏర్పాట్లను గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది సమకూర్చారు. అదేవిధంగా బతుకమ్మలు ఆటలాడే ప్రదేశాలలో చల్లటి మంచినీటి సౌకర్యాన్ని గ్రామ యువకులు స్వచ్ఛంద ఏర్పాటు చేశారు.

విజయదశమి ఈ సందర్భంగా..గ్రామ ప్రజలు.. యువకులు ఉదయం 8 గంటలకు ఎడ్లబండ్లతో అడవికి వెళ్లి జమ్మి చెట్టు తీసుకువచ్చారు. స్థానిక చెన్నకేశవ ఆలయ ప్రాంగణంలో, జమ్మి చెట్టును ప్రతిష్టింపజేసి పక్కనే హనుమాన్ ఆలయంలోని దుర్గామాతకు పూజలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలు జమ్మి చెట్టు వద్దకు చేరి, పూజలు చేసిన అనంతరం,జమ్మి ఆకులను ఒకరికొకరి ఆప్యాయంగా ఇచ్చుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణ పండగ ఉత్సవాలను జరుపుకున్నారు. శమీ పూజ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సిలారపు సత్యం, ఏఆర్ ASI వినోద్ కుమార్, మాజీ సర్పంచ్,మెట్టు దేవేందర్ సొసైటీ డైరెక్టర్, మెట్టు సమ్మయ్య, పెర్క సంతోష్, సిలారపు శ్రీనివాస్, పల్లె సదానందం, సిలారపు హరీష్ రాయగట్టు, మెట్టు రమేష్, శ్రీనివాస్, తిరుపతి, రాజేందర్, నెత్తెట్ల బాపు, బత్తుల రాజయ్య, వెంకట్ రెడ్డి, చందు, సంపత్, నామని రాజేశం, కుడుదుల నరసయ్య, సిలారపు అనిల్, సిలారపు కొమురయ్య, సదయ్య అయ్యగారు శ్రీనివాస్, మల్లేష్, సతీష్, తో పాటు భవాని మాత మాలదారులు, సిలారం సమ్మయ్య,వెంకటేష్, దుర్గాప్రసాద్,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విశాఖలో బెంగాలీల దసరా సందడి

**విశాఖపట్నం :** విశాఖలో ధునిచి నృత్యం తో బెంగా లీలు పూజలు నిర్వహిం చి ఆహ్లా దభరిత వాతావరణంలో సందడి చేశారు. విశాఖలో ఉంటున్న బెంగా లీలతో పాటు ఇతర రాష్ట్రా నికి వచ్చిన బెంగాలీలు కూడా దస రా వేడుకలు అంగరంగ వైభవంగా జరుపున్నారు. దసరాలో దుర్గమ్మ పూజ అంటే బెంగాలీకు స్పెషల్. ప్రపంచం నలుమూల నుండి ఒకే చోట చేరి కుటుంబం అంతా కలిసి ఈ దసరా పండుగ అమ్మవారు వద్దపూజలు జరుపుకుంటారు. సరదాగా కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. ముఖ్యం గా ఉత్సవాల్లో వారి నృత్యాలు ఈ వేడుకలకు హైలెట్ గా నిలుస్తాయి. దుర్గమ్మ పూజ అంటే బెంగాలీలు ధునిచి నృత్యం అనాదిగా వస్తున్న ఆచారం అని నిర్వాహకులు అంటు న్నారు. సాంప్రదాయం వస్త్రాలు కుర్తాలు చీరలు ధరించి , పురుషు లు స్త్రీలు కలిసి డాక్ శబ్దంతో ఈ నృత్యం చేయడం సంప్రదాయంగా కొనసాగుతోంది.ఈ సారి కూడా ధూమ్ ధామ్ గా వేడుకలు నిర్వ హించి వారి భక్తిని చాటుకున్నారు.

# ప్రొఫెసర్ మరణం ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటు

## – ప్రజాసంఘాల నాయకులు



**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం ప్రధాన చౌరస్తాలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు ఆదివారం రోజు మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా అకాల మరణానికి శ్రద్ధాంజలి ఘటించి కొవ్వొత్తులతో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది కేతిరెడ్డి రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ... ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా ప్రజాక్షేత్రంలో కవిగా రచయితగా విద్యావేత్తగా పౌరహక్కుల సంఘం నాయకునిగా సామాజిక చైతన్య కార్యక్రమాల్లో పాల్గొని కుల మత రహిత సమసమాజ నిర్మాణానికి తన గళంతో చైతన్య పరుస్తూ పాలక పక్ష ప్రభుత్వాల దళిత గిరిజన ఆదివాసి లపై జరుగుతున్న అమానుషలపై ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక ఉద్యమాలు నిర్మించారు. ఇది జీర్ణించుకోని కేంద్రం లోని నరకంటక మత తత్వ బిజెపి ప్రభుత్వం 2014లో మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని అభియోగం మోపి ప్రొఫెసర్ సాయిబాబా పై ఉ.పా చట్టం ప్రయోగించి ముంబై జైల్లో 10 సంవత్సరాల పాటుగా జైలు శిక్ష విధించారని సాయిబాబా పైన అభియోగాలు నిరూపణ కానందున ఈ ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు సాయిబాబా ని విడుదల చేయాలని తీర్పునివ్వడంతో గత ఆరు నెలల నుండి అస్వస్థతకు గురై అనారోగ్యంతో చనిపోవడం జరిగిందని ప్రజాస్వామిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపితే ప్రజలు ప్రభుత్వాలకు తప్పకుండా బుద్ధి చెబుతారని వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంథని మధు , అభ్యుదయ గాయకుడు ఏట రవి, నాయకులు బూడిద తిరుపతి, బెజ్జంకి డిగంబర్ , వేల్పుల గట్టయ్య , అడిచర్ల సమ్మయ్య ఐ ఆర్ వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వ్యర్థం... నల్గొండ తీర్థం

## మూసి బచావో అంటున్న నల్గొండ వాసులు



**హైదరాబాద్ :** అనంతగిరి కొండలు అరుదైన వనమూలికల సంపదతో తలతూగుతున్నాయి. అక్కడి గాలి పీల్చితే చాలు రోగాలన్నీ మాయమవుతాయని ఎంతోమంది నమ్మకం. ఆ వనమూలికల కొండల్లోనే మూసీ నదిపుట్టింది. అక్కడినుంచి దాదాపు 240 కిలోమీటర్లు ప్రయాణించి నల్లగొండ జిల్లా వాడపల్లి వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. ఆ నీరు తాగేందుకు ఎంతో విశిష్టమైనదిగా భావించేవారు. కానీ, నేడు మూసీ నది అంటేనే మురికి నీరుగా మారిపోయింది. ఇక ఈ నీరు తాగేందుకు కాదు కదా కనీసం పంటపొలాలకు కూడా వాడటం ప్రమాదకరంగా మారుతున్నది. నల్లగొండ మీదుగా ప్రవహించే మూసీ నదిలోకి నీళ్లు వచ్చాయంటే.. ఆ పరివాహక ప్రాంత రైతులకు ఆందోళన మొదలవుతుంది. ఆ నది ఎన్ని రసాయన వ్యర్థాలను తీసుకువచ్చిందో.. ఆ నీటితో తమ పంటలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లుతుందోనని భయపడుతారు. దాదాపు 40 ఏళ్ల ముందువరకు మూసీ నది నీటిని తాగునీటికి వాడుకున్న నల్లగొండ జిల్లావాసులు ఇప్పుడు విషంలా మారిన నదిని చూసి బాధపడుతున్నారు. ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళన నడుం బిగించడంపై పరివాహక రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూసీ బచావ్ అంటూ ఎలుగెత్తి నినదిస్తున్నారుఒకనాడు మూసీ నదిని అదృష్టంగా భావించిన ప్రజలే.. ఇప్పుడు ఆ నది పేరెత్తితే భయపడుతున్నారు. 1980 ప్రాంతంలో హైదరాబాదు నగరం శివార్లలోని పారిశ్రామిక ప్రాంతాలలో వెలువడిన వ్యర్థపదార్థాలను మూసీ నదికి జత చేసి చిన్నచిన్న నాలాల్లో వదలడంతో నీటి కాలుష్యం మొదలైంది. గణనీయంగా పెరిగిపోయిన జనాభాతో నగరంలోని మురికి నీటిని మూసీ నదిలోకి వదలడంతో ఆ నది మురికి కూపంగా మారింది. ప్రతిరోజు జంట నగరాల నుంచి కొన్నేళ్ల క్రితం వరకు దాదాపు 350 మిలియన్ లీటర్ల మురికి నీరు కలిసేది. కానీ ఇప్పుడు క్రమంగా 1,625 మిలియన్ మీటర్లకు చేరుకుందని తెలుస్తున్నది. మూసీ నది పరివాహ ప్రాంతం వెంట సుమారు 12 వేలకు పైగా పరిశ్రమలు ఉన్నాయి. కేవలం జీడిమెట్ల ప్రాంతం నుంచే వెయ్యి మిలియన్ లీటర్ల మురికి నీరు మూసీలోకి వస్తున్నదని సమాచారం. అనేక ఫార్మా కంపెనీల నుంచి వస్తున్న విషపు నీరు.. మందుల తయారీ నుంచి వచ్చిన సూపర్ బగ్స్ ఎక్కువ నీటిని కాలుష్యం చేస్తున్నాయి. నాచారం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద చెరువు పటేల్ చెరువులో శుభ్రపరచిన నీటిని పరిశ్రమల్లో యంత్రాలను చల్లబరిచేందుకు.. కడిగేందుకు వినియోగిస్తున్నారు. దీనికితోడు ఇంటి వ్యర్థాలు రసాయనాలతో కూడిన డిటర్జెంట్ మురికి నీరు కూడా మూసీలో కలుస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా కాలుష్యంపై 14 దేశాలలోని 240 నదులపై శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలో భయంకరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ప్రపంచంలోని నదుల్లో అత్యంత కాలుష్యాన్ని వెదజల్లే నదుల్లో మూసీ 22వ స్థానంలో ఉంది. ఈ నది నీళ్లలో కెమికల్స్ విపరీతంగా పేరుకుపోయాయని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఈ నీటిలో 48 రకాల క్రియాశీలక ఔషధ పదార్థాల ఆనవాళు ఉన్నాయని గుర్తించారు. యాంటీబయా టిక్స్ (బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల నివారణకు వాడే మందులు) యాంటీ డిప్రెసెంట్లు కూడా ఎక్కువ మోతాదులో ఉన్నాయని వెల్లడించారు. మూసీ పరివాహక ప్రాంతం మొత్తం భూగర్భ జలాలు మెడిసిన్‌తో సమానమని., అంతే దాని అర్థం రోగం లేకపోయినా మందులు వేసుకున్నట్లేనని చెప్పారు. ఫలితంగా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు మందులు వేసుకున్నా.. అవి పని చేయవని కొత్త రోగాలు రావడం ఖాయమని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. మూసీ నది మొత్తం ఫార్మా డంపింగ్‌గా మారిపోయింది. ఈ పరివాహక ప్రాంతంలో సుమారు 70 కిలోమీటర్ల దాకా నీరు కాలుష్యమైంది. భూగర్భంలో 40 కిలోమీటర్ల లోతు వరకు కాలుష్యం చేరిపోయింది. నీటిలో 0.3 మిల్లీ గ్రాముల ఉండవలసిన బయో కెమికల్ ఆక్సిడెంట్లు 172 ఎంజీల నుంచి 1085 ఎంజీల వరకు చేరాయంటే పరిస్థితి ఎంతగా విషమించిందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యం దెబ్బతిని అనేక రకాలైన క్యాన్సర్లు కిడ్నీ వ్యాధులు, చర్మవ్యాధులు, గర్భస్రావాలు, గొంతు, కడుపు నొప్పి ఆర్థరైటిస్ లాంటి వింత వ్యాధులతో లెక్కలేనంత నష్టం జరుగుతుందని శాస్త్రవేత్తలు తమ పరిశోధనలు తెలిపారు. మూసీ నీటి ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 2 లక్షలకు పైగా ఎకరాల పంటలు సాగవుతున్నాయి. మూసీ నది నీటిని వాడడం వల్ల ప్రజా ఆరోగ్యానికి కాకుండా జంతువులకు సైతం తీవ్రమైన హానికరమని తెలిసినప్పటికీ ఇప్పటికీ మూసీ నది నీరే సాగునీటి పంటలకు ఆధారంగా ఉంది. ఆ పంటలకు వేరే సాగునీరు వాడుదామన్న అవకాశాలు లేకపోవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీబీనగర్, పోచంపల్లి, చౌటుప్పల్, భువనగిరి, వలిగొండ, మోత్కూర్, ఆత్మకూర్, రామన్నపేట లాంటి మండలాల్లో చాలామంది రైతులు మూసీ నీటిపైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. మూసీకి అనుబంధ కాలువలుగా ఉన్న పిల్లయాపల్లి, ధర్మారెడ్డి పల్లి, బునాదిగాని కాలువ, భీమలింగం కాల్వ, ఆసిఫ్ నగర్ ద్వారా మూసీ నది నీరు సాగునీటికి అందుతుంది. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 70వేల ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 1.15ఎకరాలు , సూర్యాపేట జిల్లాలో దాదాపు 40 వేల ఎకరాల వరకు సాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రాంతాల్లోని ప్రజలు ప్రతిరోజు కాలుష్యంతో పోరాడుతూనే ఉన్నారు. తమకు తెలియకుండానే రోగాల బారిన పడుతూ తమ సంపాదనలో 50 శాతానికి పైగా వైద్యానికే ఖర్చు చేయాల్సి వస్తున్నది. పరిశ్రమల వ్యర్థ పదార్థాలతో కలుషితమైన మూసీ నీటిని వ్యవసాయ పంటలకు వాడుతున్నారు. ఆ నీరు భూమిలో ఇంకిపోవడంతోపాటు పంటకు కూడా అందివ్వడం వల్ల కెమికల్ అంత పరోక్షంగా ధాన్యంలోకి చేరుతుంది. అలాంటి ఆహారం తినడం వల్ల ప్రజలు అనేక రకాల రోగాలబారిన పడాల్సి వస్తుంది. మూసీ నది నీటితో పండిన పంటలు తినడం మనిషికి అత్యంత ప్రమాదకరం. అందుకే మూసీ పరివాహక ప్రాంతంలో ప్రజలు ఎక్కువ రోగాలబారిన పడుతుంటారు

# ఆస్తుల కోసం కోర్టు మెట్లు

## నకిలీ పత్రాలు సృష్టించారంటున్న నిజాం వారసులు

**హైదరాబాద్ :** నిజాం అంటేనే తెలంగాణ. హైదరాబాద్‌ను రాజధానిగా చేసుకుని బ్రిటిష్ పాలకులకు సామంతులుగా ఉంటూ.. నిజాంలు తెలంగాణతోపాటు, మహారాష్ట్ర, కర్నాటకలోని కొన్ని సంస్థానాలను పాలించారు. తమ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేశారు. చెరువులు తవ్వించారు. తాగునీటి సమస్య పరిష్కరించారు. రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించారు. నిజాంలు నిర్మించిన అనేక కట్టడాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి. సుమారు 400 ఏళ్లు నిజాంలు తెలంగాణను పాలించినట్లు చరిత్ర చెబుతోంది. చార్మినార్ నిజాంలు నిర్మించినదే. ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలన సమయంలో భారత దేశానికి బ్రిటిష్ పాలకులు స్వాతంత్ర్యం ఇచ్చారు. అయితే నిజాం మాత్రం భారత్‌లో విలీనానికి అంగీకరించలేదు. దీంతో 1948లో హోం మంత్రి సర్దార్ వల్లాభాయ్ పటేల్ సైనిక చర్యతో ఏడో నిజాం దిగివచ్చారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసేందుకు అంగీకరించారు. ఇదిలా ఉంటే నిజాం సంపదకు కొదువలేదు. వందల ఏళ్లు పాలించిన నిజాంలు భారీగా భూములు, వజ్రవైడూర్యాలు, ఆభరనాలు సంపాదించారు. ఇప్పటికీ నిజాంల పేరిట దేవంలో ఆస్తులు ఉన్నాయి. చాలా వరక అన్యాక్రాంతం అయ్యాయి. ఇప్పటికీ కొందరు తప్పుడు పత్రాలతో కాజేసే ప్రయత్నంలో ఉన్నారు. తాజాగా ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ మనుమరాలు ప్రిన్సెస్ ఫౌజియా పోలీసులను ఆశ్రయించారు. తన తాత ఆస్తులను కాజేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, నకిలీ పత్రాలు సృష్టించారని ఫిర్యాదు చేశారు. తమిళనాడులోని రూ.121 కోట్ల విలువైన ఆస్తులు కాజేసే ప్లాన్ చేశారని పేర్కొన్నారు. వారిపై చర్య తీసుకోవాలని కోరారు. ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ రెండో కుమారుడు హైనస్ వాల్షన్ ప్రిన్స్ మౌజ్జమ్ ఝూ బహదూర్ కుమార్తె ఫాతిమా. హైదరాబాద్ లోని బంజారా హిల్స్‌లో నివాసం ఉంటున్నారు. నాంపల్లి ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తాము ఏడో నిజాం వారసులమని 2016లో తెరపైకి వచ్చారు. తమ పేరిన నిజాం జరరల్ పవర్ ఆఫ్ అటార్నీ చేశారంటూ 150 మంది సాక్షులతో కోర్టుద్వారా వారసత్వ పత్రం పొందారు. అయితే అవన్నీ నకిలీవని, ఫోర్జరీ సంతయాలతో సృష్టించారని తాజాగా ఫాతిమా పోలీసులను ఆశ్రయించారు. ఆ పత్రాలతో నిజాం ఆస్తులు కాజేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. నిజాం వారసుల పేరుతో ప్రభుత్వం నుంచి పరిహారం కూడా పొందుతున్నట్లు తెలిపారు. ముస్లిం పర్సనల్ చట్టం ప్రకారం ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు దుల్హాన్ పాషా ఒక్కరే భార్య అని తెలిపారు. ఆయన భార్యలుగా చెప్పుకుంటున్న వారికి చట్ట ప్రకారం అర్హత లేదని తెలిపారు. కొందరు నకిలీ పత్రాలతో కోర్టును మోసగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిజాంకు తమిళనాడులో రూ.121 కోట్ల విలువైన ఎస్టేంట్ ఉంది. దానిని కాజేసేందుకు నిందితులు తాము నిజాం వారసులుగా చెప్పుకుంటున్నారని ఫాతిమా ఫిర్యాదులో తెలిపారు. వారిపై చర్య తీసుకోవాలని పోలీసులను కోరారు. అయితే పోలీసులు కేసు నమోదు చేయకపనోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం ఆదేశాలతో తాజాగా సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిసెంబర్ తర్వాతే ప్రజల్లోకి గులాబీ బాస్



**మెదక్ :** కేసీఆర్.. మూడు అక్షరాల ఈ పదం ఓ సంచలనం. ఆయనే ఓ సైన్యం. అతడే ఆ పార్టీకో నమ్మకం. అలాంటి దళపతి మీడియాలో కనిపించకపోవడం.. తెలంగాణ భవన్‌కు రాకపోవడం క్యాడర్ లోటుగా ఫీల్ అవుతుందట. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కాలి తుంటికి గాయం కావడంతో రెస్ట్ తీసుకున్నారు కేసీఆర్. గాయం నుంచి పూర్తిగా కోలుకోక ముందే..కృష్ణాజలాల్లో అన్యాయం జరుగుతుందంటూ నల్గొండలో నిర్వహించిన సభలో పాల్గొన్నారు.ఆ తర్వాత మళ్లీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బిజీగా గడిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఓ రోజు సభకు హాజరయ్యారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్యాడర్, లీడర్లతో అప్పుడప్పుడు ఫాంహౌస్‌లో పిచ్చాపాటి సమావేశాలు కూడా నిర్వహించారు. ఆ తర్వాత సైలెంట్ అయిపోయారు కేసీఆర్. ఎవరైనా ముఖ్యనేతలు కలవాలన్నా అక్కడికే పిలిపించుకుని మాట్లాడుతున్నారు. గులాబీ బాస్ సైలెంట్‌గా ఉండటంపై క్యాడర్ ఆందోళన చెందుతుందట. అధినేత మౌనంగా ఉండటంపై పార్టీ నేతలు, కార్యకర్తలు అసంతృప్తిలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. రుణామాఫీ, రైతు భరోసా వంటి పథకాలతో పాటు..హైడ్రా, మూసీ ప్రక్షాళనపై పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ అంశాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు జనంలోనే ఉంటున్నారు. కేసీఆర్ మాత్రం ఎక్కడా నిరసనల్లో పాల్గొనడం లేదు. ప్రెస్‌నోట్లు కూడా ఇవ్వడం లేదుగజ్వేల్ ప్రజలు కూడా కేసీఆర్ నియోజకవర్గానికి రాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. పది నెలలుగా కేసీఆర్ గజ్వేల్‌కు వెళ్లకపోవడంతో వెయ్యికిపైగా షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పెండింగ్‌లోనే ఉండిపోయాయన్న చర్చ జరుగుతోంది. కేసీఆర్ ఫాంహౌస్ నుంచి ఎందుకు బయటికి రావడం లేదంటూ సీఎం రేవంత్‌తో పాటు కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నా లైట్ తీసుకుంటున్నారు గులాబీ బాస్.కేటీఆర్, హరీశ్‌రావు, మా సోషల్ మీడియానే తట్టుకోలేకపోతున్నావ్..ఇక బాస్ దిగితే ఫేస్ చేయగలవా అని ఎదురు దాడి చేస్తోంది బీఆర్ఎస్. పార్టీ వ్యవహారాలు, ప్రజా సమస్యలపై కేటీఆర్, హరీశ్ రావులు ఎంత సీరియస్‌గా పనిచేస్తున్నా కేసీఆర్ తెరమీద కనిపించని లోటు మాత్రం స్పష్టంగా ఉందట. సార్ బయటికి వస్తేనే పార్టీలో జోష్ వస్తుందని అనుకుంటున్నారట. ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ యాక్టివ్ కాకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయంటున్నారు కొందరు బీఆర్ఎస్. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇచ్చే ఆలోచనలో గులాబీ బాస్ ఉన్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన మేలేంటో..నష్టమేంటో ప్రజలకే అర్థం అవుతుందని కేసీఆర్ భావిస్తున్నారట.ఏడాది సమయం ఇచ్చి విమర్శించినా ప్రజలు రిసీవ్ చేసుకునే పరిస్థితి ఉంటుందని.. ఆలోపే ప్రభుత్వాన్ని టార్గెట్ చేయొద్దని గులాబీ బాస్ అనుకుంటున్నారట. డిసెంబర్ తర్వాత దళపతి ఫీల్డ్‌లోకి దిగుతారని అంటున్నారు. అప్పటి నుంచి రెగ్యులర్‌గా పార్టీ క్యాడర్, లీడర్లతో రెగ్యులర్‌గా మాట్లాడుతారని..పార్టీ యాక్టివిటీ ఇంకా పెరిగిపోతుందని చెబుతున్నారు.

## అమెరికాలో తగ్గిన కొలువులు..

**న్యూఢిల్లీ :** డిగ్రీవరకు భారత్‌లో చదివి.. ఉన్నత చదువుల అబ్రాడ్‌లో చదవాలి.. మత పిల్లలు జీవితంలో ఉన్నతస్థాయిలో స్థిరపడాలి.. ఇదీ నేటితరం తల్లిదండ్రుల ఆలోచన. ఇక చదివితే అబ్రాడ్‌లోనే చదవాలి.. అక్కడే కొలువు కొట్టాలి. అక్కడే స్థిరపడాలి. అక్కడి సొమ్ముతో భారత్‌లో పెట్టుబడులు పెట్టాలి. ఇదీ నేటితరం యువతరం ఆలోచన. దీనిని నెరవేర్చుకునేందుకు యువత చాలా కష్టపడుతోంది. ఇక తల్లిదండ్రుల కూడా పిల్లల డాలర్ డ్రీమ్ నెరవేర్చేందుకు ఆదాయం కూడబెడుతున్నారు. అప్పో సప్పో చేసి ఉన్నత చదువులు చదివిపిస్తున్నారు. అన్నీ కుదిరితే అబ్రాడ్‌కు పంపుతున్నారు. కరోనా ముందు వరకు అబ్రాడ్ చదువులు బాగానే సాగాయి. చదువు పేరుతో వెళ్తున్న చాలా మంది అక్కడ చదువుతూనే సంపాదించడం అలవాటు చేసుకుంటున్నారు. ఇక్కడ చిన్నచిన్న పనులు చేయడానికి మొహమాటపడేవారు. అక్కడ షాప్ కీపర్లుగా, పెట్రోల్ బంకుల్లో, డెలివరీ బాయిస్‌గా పనిచేస్తున్నారు. ఉన్నత చదువులు చదివి అక్కడ ఏం చేసినా గౌరవంగానే ఉంటుంది. అందుకే చాలా మంది అమెరికాతోపాటు యూకే, కెనడా, జర్మని, ఫ్రాన్స్, రష్యా బాట పడుతున్నారు. చదువు కాస్త తక్కువగా ఉన్నవారు గల్ఫ్ దేశాలకు కూలీలుగా వెళ్తున్నారు. కరోనా తర్వాత ఆర్థిక మాంద్యం, వర్క్‌ఫ్రం హోం కల్చర్ పెరగడంతో చాలా కంపెనీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో ఉద్యోగాల్లో కోత విధిస్తున్నాయి. అమెరికాలో ఉద్యోగాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. పెద్దపెద్ద కంపెనీలు ఇప్పటికే ఉన్న కొలువులను కోత విధిస్తున్నాయి. ఇక కొత్త ఉద్యోగాల సంగతి అంతే. పార్ట్‌టైం జాబులు కూడా దొరకడం లేద. దీంతో విద్యార్థులు ఇప్పుడు అమెరికా కన్నా.. యూకే, కెనడా, జపాన్, జర్మనీ, ఆస్ట్రేలియా వెళ్తున్నారు. అక్కడ కూడా ఆ దేశబూలకూ వలసలు పెరగడం కారణంగా ఆయా దేశాలు కూడా నిబంధనలు కఠినతరం చేస్తున్నాయి. స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విదేశాల్లో కొలువు కల చెదురుతోంది. ఇక విదేశాల్లో ఉద్యోగుల సంక్షోభం ఎలా ఉందో చూస్తే విదేశాలకు వెళ్లాలనే ఆందోళన పెరుగుతోంది. తాజాగా కెనడాలో ఒక సూపర్‌వైజర్ పోస్టుకు ఇటీవల నోటిఫికేషన్ ఇచ్చారట. దీని కోసం 3 వేల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో భారతీయులే 1,800 మంది వరకు ఉండడం గమనార్హం. నిరుద్యోగ రేటుకు నిదర్శనం. అక్కడే సంపాదించి, అక్కడి ఖర్చులు తీర్చుకోవానుకునేవారు ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. మళ్లీ తల్లిదండ్రులపై ఆధారపడుతున్నారు. చదువుకునే సమయంలో అవకాశాలు లేక ఆందోళన చెందుతున్నారు. మరోవైపు కెనడా, ఆస్ట్రేలియా విధించిన ఆంక్షలు, పెంచిన అద్దెలు భరించలేక స్వదేశానికి వస్తున్నారు.

## మైసూరుకు దసరా శోభ

**బెంగళూరు :** ఈసారి దసరాకు మైసూరు వెళ్లారా..? లైఫ్‌టైమ్‌లో ఒక్కసారైనా దసరా పండగను మైసూర్లో చూడాల్సిందే. మైసూరుకెళ్లి దసరాను సెలబ్రేట్ చేసుకున్న ప్రతీవాళ్లూ చెప్పే మాటే ఇది. ఎందుకంటే మైసూర్ అంటే దసరా.. దసరా అంటేనే మైసూరు.. మైసూరులో జరిగే శరన్నవరాత్రులు.. చూడ్డానికి రెండు కళ్లూ సరిపోనంత గొప్ప సంబరం అది. 400 ఏళ్లకు పైగా చరిత్రున్న మహా వేడుక అది..పదిమంది కూడితే పండగ. వందలు-వేలమంది కలగలిస్తే అది ఉత్సవం. మరి.. లక్షల మంది ఒక్కచోట చేరి సంబరమాడితే.. అది మహోత్సవం. దేశమంతటా దేవీ శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అవన్నీ ఒక ఎత్తయితే.. మైసూరులో జరిగే దసరా ఉత్సవం.. రాయల్ ఫెస్టివల్ ఒక్కటీ ఒక ఎత్తు..జోష్ అన్‌లిమిటెడ్.. జాయ్ అన్‌లిమిటెడ్.. సెలబ్రేషన్ అన్‌లిమిటెడ్.. మస్తీ అన్‌లిమిటెడ్. ట్రెడిషనల్ ఎంటర్‌టైన్‌మెంట్‌కి పర్‌ఫెక్ట్ కేరాఫ్ ఏదంటే ఇంకేంటి మైసూరు దసరానే. ఎందుకంటే.. 400 ఏళ్ల నుంచీ కంటిన్యూ ఔతున్నా వన్నె తగ్గని మహా సంప్రదాయం ఇది..కన్నడ నాట నాద హబ్బ.. అంటే రాష్ట్ర పండుగ. దసరా ఉత్సవాలకు అక్కడ జనం ప్రభంజనంలా కదులుతుంది. అన్ని ఊర్లూ మైసూరు వైపే దారితీస్తాయి. నాటోన్లీ కర్నాటక.. దక్షిణాది ఉత్తరాది ఏకమై.. దేశం యావత్తూ మైసూరు దసరా కోసం కళ్లింత చేసుకుని ఎదురుచూస్తుంది. విజయదశమి నాటికి లక్షలమంది జనంలో కిక్కిరిసిపోతుంది మైసూర్ మహా నగరం..మైసూర్ దసరా ఉత్సవాల క్యాలెండర్ కూడా ప్రభుత్వమే అధికారికంగా ప్రకటించాలి. 2024 దసరా వేడుక అక్టోబర్ 3 ఉదయం 9 గంటలా 15 నిమిషాలకు మొదలై 12వ తేదీ శనివారం అర్థరాత్రి దాకా కొనసాగుతుంది. చాముండి హిల్స్‌లోని చాముండేశ్వరి ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయి. గత ఏడాది రాష్ట్రంలో కరువు పరిస్థితి ఏర్పడ్డా.. రుతుపవనాల ప్రభావంతో వర్షాలు బాగా కురవడంతో రైతాంగం కుదుటపడింది. అందుకే.. ఈ ఏడాది దసరా వేడుకల్ని మునుపటి కంటే ఘనంగా నిర్వహించాలని ప్లాన్ చేసింది కన్నడ సర్కార్. నెలరోజుల ముందునుంచే రిహార్సల్స్ మొదలౌతాయి.





## క్రిస్మస్‌కు వస్తున్న ప్రియదర్శి 'సారంగపాణి జాతకం'

టాలీవుడ్ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, బలగం నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'సారంగపాణి జాతకం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మన్, 'సమ్మోహనం, చిత్రాలు నిర్మించిన శ్రీదేవి మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ఆకట్టుకుంది. అయితే దసరా కానుకగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా.. డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాని శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. వి.కె. నరేష్. తనికెళ్ళ భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి , కె.యల్.కె. మణి కీలక పాత్రలలో నటిస్తున్నారు.

## దీపావళికి బాలయ్య 'ఎన్‌బీకే 109' టైటిల్ టీజర్

టాలీవుడ్ సీనియర్ హీరో బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఎన్‌బీకే 109. వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. దసరా కానుకగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా టైటిల్ టీజర్‌ను దీపావళి కానుకగా.. విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అలాగే ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌తో పాటు కన్నడ నటుడు రిషి విలన్ పాత్రల్లో నటించబోతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఊర్వశి రౌటేలా పోలీసాఫీసర్‌గా కనిపించబోతుంది. చాందినీ చౌదరి కీలక పాత్ర పోషిస్తోంది.






## విడుదల తేదీ ప్రకటించిన రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఫ్యాన్స్‌తో పాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో గేమ్‌ఛేంజర్ ఒకటి. టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో ఈ సినిమా రానుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మొదట ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా విడుదల చేద్దామనుకున్నారు మేకర్స్. అయితే డిసెంబర్‌లో పుష్ప సినిమా ఉండడం.. మరో వైపు క్రిస్మస్ కంటే సంక్రాంతి బెటర్ అని చిత్రబృందం భావించడంతో ఈ చిత్రం క్రిస్మస్ నుంచి సంక్రాంతికి రాబోతున్నట్లు ప్రకటించింది. అయితే సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర రానున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాను గేమ్ ఛేంజర్ కోసం వాయిదా వేసుకున్నారు. దీనిపై నిర్మాత దిల్ రాజు కూడా వీడియో రూపంలో అధికారిక ప్రకటన ఇచ్చాడు.

## ప్రతినిధి 2 హీరోయిన్‌తో నారా రోహిత్ నిశ్చితార్థం

### ఆశీర్వదించిన చంద్రబాబు


హైదరాబాద్ : నటుడు నారా రోహిత్ త్వరలో ఓ ఇంటి వాడు కాబోతున్నాడు. ఆయనకు కళ్యాణ ఘడియలు వచ్చేశాయి. ప్రతినిధి 2 హీరోయిన్ సిరిలెల్లతో నారా రోహిత్ పెళ్లి జరగనుంది. అయితే ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో నారా రోహిత్ నిశ్చితార్థ వేడుక జరిగింది. ఈ వేడుకకు ఏపీ సీఎం చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు, సిరిలెల్ల కుటుంబ సభ్యులతో పాటు ఇరు కుటుంబాలకు చెందిన అత్యంత సన్నిహితులు హాజరయ్యారు. నిశ్చితార్థం అనంతరం నారా రోహిత్, సిరిలెల్లకు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు చెప్పారు. ఇక రోహిత్, సిరిలెల్ల ఎంగేజ్‌మెంట్‌కు చెందిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చంద్రబాబు తమ్ముడి కుమారుడే నారా రోహిత్. ఈయన 'బాణం' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా తెరకెక్కిన ఈ చిత్రంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. 2011లో విడుదలైన 'సోలో'తో తొలి విజయాన్ని సొంతం చేసుకున్నారు నారా రోహిత్. ఆ తర్వాత 'సారొచ్చారు', 'ఒక్కడినే', 'ప్రతినిధి', 'రౌడీ ఫెలో', 'అసుర', 'జో అచ్యుతానంద' వంటి సినిమాల్లో నటించి మెప్పించారు రోహిత్. 2018లో విడుదలైన 'వీర భోగ వసంత రాయలు' సినిమా తర్వాత దాదాపు ఆరేండ్లు సినిమాలకు దూరంగా ఉన్నారు. ఈ ఏడాది నారా రోహిత్ హీరోగా నటించిన 'ప్రతినిధి 2' విడుదలై ప్రేక్షకులను అలరించింది. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే నటి సిరితో రోహిత్‌కు ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో వివాహ బంధంలోకి అడుగుపెడుతున్నారు.





## అదే నా సమస్య.. నా భర్త అర్థం చేసుకున్నారు!

బాలీవుడ్ హీరోయిన్ ఆలియాభట్ ఓ ఇబ్బంది పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తాజాగా కరీనా కపూర్ ఖాన్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ఆమె ఈ విషయాలను పంచుకుంది. ఈ సమస్య విషయంలో భర్త రణ్‌బీర్ కపూర్ తనకెంతో మద్దతుగా నిలిచినట్లు అలియా చెప్పుకొచ్చింది. "రాహా పుట్టిన తర్వాత ఆమె ఫొటోను పంచుకోకపోతే జనాలు ఏమనుకుంటారోనని అనుకునేదాన్ని. నాకు కాస్త అసౌకర్యంగా ఉండేది. ఎందుకంటే తను చాలా చిన్న పాప. తను ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్ కాకూడదు. 2023లో క్రిస్మస్ సందర్భంగా లంచ్ చేద్దామని కారులో బయలుదేరాం. అప్పుడు రణ్‌బీర్ 'మనం రాహాతో కలిసి ఈ రోజు ఫొటో దిగుదామా' అని అడిగాడు. నేను ఒక్కసారిగా కంగారుపడ్డాను. 'నువ్వు నిజంగా అంటున్నావా' అని అన్నాను. ఎందుకంటే నాకెందుకో ఆందోళనగా అనిపించింది. ప్రతి క్షణం అలాగే అనిపిస్తూ ఉంటుంది. కొన్నిసార్లు అది మరింత తీవ్రంగా ఉంటుంది. నా పరిస్థితిని రణ్‌బీర్ అర్థం చేసుకున్నాడు. వేరే విషయాల గురించి మాట్లాడటం మొదలు పెట్టాడు. బాంద్రా, జుహూ ఇలా ఏదో ఒకటి మాట్లాడేవాడు. ఇదంతా జీవితంలో ఒక బాగమని కొన్నాళ్ల తర్వాత నాకు అర్థమైంది" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆలియాభట్ కథానాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలు చేస్తూనే కమర్షియల్ చిత్రాల్లోనూ నటిస్తోంది. తాజాగా 'జిగ్రా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దసరా కానుకగా వచ్చిన ఈ చిత్రం తెలుగులోనూ విడుదలైంది. ప్రస్తుతం 'ఆల్ఫా' చిత్రంలో నటిస్తోంది.




## రూ.500 కోట్ల క్లబ్‌లో ఎన్టీఆర్ 'దేవర'

ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన దేవర చిత్రం బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. ఫస్ట్ రోజే నుంచే కలెక్షన్ల సునామీ సృష్టిస్తున్న ఈ చిత్రం తాజాగా రూ.500 కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ అయ్యింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. మొదటిరోజు రూ.172 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండు రోజుల్లో రూ.243 కోట్ల వసూళ్లను సాధించింది. చాలా రోజుల తర్వాత తారక్ సోలోగా రావడంతో ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ థియేటర్లకు క్యూ కడుతున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పించగా.. యువసుధా ఆర్ట్స్ పతకంపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె సంయుక్తంగా నిర్మించారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com